www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 221 బుధవారం, మే 06, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

**జనాదేశాన్ను చోరీ చేసిన బిజెపి: మరోమారు రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ,మే 5 :** బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరిగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై

మిగతా2లో...

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

- ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ
- మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



**చెన్నై,మే 5 :** తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది.

మిగతా2లో...

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

**- అమిత్ షా, జెపి నడ్డాలకు పార్టీ బాధ్యతలు**



**న్యూఢిల్లీ,మే 5 :** పశ్చిమ బెంగాల్, అసోంలలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్దం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది.

మిగతా2లో...

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా

# కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**రాజన్నసిరిసిల్ల,మే 5 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్టాట్రమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్ర దేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును

మిగతా2లో...



## దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు

● రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు ● చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు ● మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు ● సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ● ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు ● కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,మే 5 :** దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి

మిగతా2లో...



## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు
- వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**హనుమకొండ,మే 5 :** బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు

మిగతా2లో...

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

- బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం
- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్,మే 5 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం

మిగతా2లో...

## ప్రధాని పర్యటనలో భారీ భద్రత

**కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: అధికారులతో సమీక్షలో సిఎస్ ఆదేశం**



**హైదరాబాద్,మే 5 :** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మే 10వ తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆదేశించారు. అలాగే

మిగతా2లో...

## ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన

# వర్షాలు

**- తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక**



**విశాఖపట్టణం,మే 5 :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయల సీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారు లు వెల్లడించారు. ఈ పరిస్థితుల

మిగతా2లో...




## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

- డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్
- ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి
- 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్‌కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ

**హైదరాబాద్,మే 5 :** అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు

మిగతా2లో...

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్



2లో

# దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద – మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ – వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్ద్వాల్ – సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచి ర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గ మనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

**జనగామ,మే 5 :** రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ. 22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# ప్రధాని పర్యటనలో భారీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను ఆయన సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రధానమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు అదేరోజు బహిరంగసభలో పాల్గొననున్నారు. అందుకు అనుగుణంగా బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖకు ప్రధాన కార్యదర్శి సూచించారు. బేగంపేట్ విమానాశ్రయం, హెలిప్యాడ్‌లతో పాటు అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులను, అవసరమైన వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కాన్వాయ్ పర్యటించే మార్గాలలో రోడ్లను పరిశీలించాలని ఏ వైన మరమ్మత్తులు ఉంటే యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పోలీసు, ఉఊఓఅ, రోడ్లు భవణాల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ , నవీన్ మిట్టల్, దానకిషోర్, వాణిప్రసాద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, ఇంటిలిజెన్స్ అడిషనల్ డిజి అనిల్ కుమార్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విసి సజ్జనార్, రమేష్ , సుమతి, ÷ర్ సర్వీసెస్ డీజీ, విక్రమ్ సింగ్ మన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్‌లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో – ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌కు ఆయన భూమి పూజ నిర్వహించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు.

సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్ట్స్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్టాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు.

ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు.

ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిన్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గ చూపుతారో తెలియాలి.

# బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది. మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు.కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు.

బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

# గాల్లోనే ఆరిపోతున్న గౌడన్నల జీవితాలు

**-ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి నేరెళ్ల మొగిలి గౌడ్ మృతి**







**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మే 05 (పీపుల్స్ న్యూస్):** గాల్లోనే గౌడన్నల జీవితాలు ఆరిపోతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన మొగిలి గౌడ్ (50) ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పిడిసిల్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వృత్తినే జీవనాధారంగా చేసుకొని కుటుంబ బారాలను వెల్లదీసుకుంటున్న గౌడన్నలు తాటి చెట్లపై నుండి పడి మృత్యువాత పడుతుండడంతో..గౌడన్నల కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి.. గౌడన్నల జీవితాలకు భరోసాను కల్పించాలని, మృతి చెందిన నేరెళ్ల మొగిలి గౌడ్ కుటుంబం వీధిన పడకుండా రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, జై గౌడ్ ఉద్యమ యువత భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు గౌడన్నలకు ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకోవాలని గౌడ సమాజం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

## పాపయ్యపల్లిలో వైభవంగా హనుమాన్ మహా శోభాయాత్ర. (నగర సంకీర్తన)





**ములుగు జిల్లా ప్రతినిధి మే 05(పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపూర్ రామప్ప మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో భక్తాంజనేయ దేవస్థానం నుండి. ఆంజనేయ స్వామి మహా శోభాయాత్ర (నగర సంకీర్తన). అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలోని హనుమాన్ మాలాధార భక్తులు ఉదయం నాలుగు గంటలకు లేచి పూజా కార్యక్రమం చేసుకొని నగర సంకీర్తన ప్రారంభించారు జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ పురవీధులు తిరుగుతూ రామనామం స్మరించుకుంటూ తిరుగుతుంటే గ్రామ మహిళలు హనుమాన్ భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామమంతటా రామనామం మారుమోగింది అనంతరం భక్తులు గ్రామం సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని. గ్రామంలో పసిడి పంటలు సమృద్ధిగా పండాలని. ఆ భగవంతున్ని వేడుకున్నారు..ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆంజనేయ స్వామి భక్తులు గురుస్వాములు కన్యసాములు గ్రామస్తులు మహిళలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ తల్లి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసిన చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి







**చిట్యాల ప్రతినిధి మే 05 (పీపుల్స్ న్యూస్,):** చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి 5వ వార్షికోత్సవం సందర్భంగా అతనికి ప్రత్యేక పూజలు గత నాలుగు రోజులు నుండి నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని తల్లి ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉండాలని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి కృపతోనే వారి కుటుంబాలు సుఖసంతోషాలతో వీర జిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అతని కృప ప్రజలందరికీ ఉండాలని వేడుకున్నానని ఆమె అన్నారు అనంతరం కమిటీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తి రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు బుర్ర రాజకుమార్ గుర్రపు రాజు బుర్ర నరేష్ అందాల పెల్లి శ్రీనివాస్ బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ చింతల రాజేందర్ వల్లాల ప్రవీణ్ గుండా మణికుమార్ కిసారపు ప్రభాకర్ పెరుమాండ్ల రాజు బుర్ర రాహుల్ బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మే 05 (పీపుల్స్ న్యూస్):** రైతులకు ఆయిల్ ఫామ్ పంట తో అధిక లాభాలు చేకూరే అవకాశం ఉందని, ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ రైతులు సేద్యం చేసే పంటల డిమాండ్ సప్లై లపై ధర నిర్ణయం అవుతుందని, మార్కెట్లో డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. నిత్యవసర సరుకుగా ఉన్న వంట నూనె నిల్వలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఆయిల్ పంటకు మంచి డిమాండ్ ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి కనబరుస్తూ ఇతర రైతులకు కూడా దాని ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు లో అంతర్గత పంటలను కూడా సేద్యం చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు రెండు పంటల ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుబడి చేస్తే 30 సంవత్సరాల వరకు నిరంతర పంట దిగుబడితో ఆదాయం సమకూరుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన











పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలపై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందించి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముందుగా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 1,069 మంది రైతుకు 3,562.40 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలలో 50 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన పంటలకు కూడా సబ్సిడీ అందిస్తుందని రైతులు పంట మార్పిడికి అంతర్గత పంటలు ఉద్యానవన పంటలపై జిల్లా రైతులు ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లెపల్లి రాజేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, డిసిఓ రామ్మోహన్, కె ఎన్ బయోసైన్స్ కంపెనీ యం డి సుధా రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా పౌష్టికాహారం పంపిణీ

**ములుగు జిల్లా ప్రతినిధి, మే 05 (పీపుల్స్ న్యూస్):** ములుగు లోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ - బిక్షపతి చేతుల మీదుగా అంగన్వాడీ లబ్ధిదారులకు పౌష్టిక ఆహారాన్ని అంద చేశారు. జిల్లా కేంద్రంలో ములుగు బ్యాంకు కాలనీ అంగన్వాడీ సెంటర్ లోని లబ్ధిదారులకు పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ హాజరై మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవలు, అంగన్వాడి సెంటర్ లలోని టీచర్లు నిర్వహిస్తున్న విధులు ఎంతో బాగున్నాయని ఆమె కొనియాడారు. అంగన్వాడి కేంద్రంలోని మౌలిక సదు పాయాల పరిస్థితిని కౌన్సిలర్ల తోపాటు మున్సిపల్ చైర్మన్ స్వయంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలకు





వేసవిసెలవుల్లో కూడా పోషక విలువలను అందిం చడానికి నెలకు సరిపడే సరుకులు బియ్యం, పప్పు, నూనె, పాలు, గుడ్లు,నెల రోజులకు సరిపోను గర్భిణీలు, బాలింతలు చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లెల్ల స్వాతి, గుంటోజు పావని, కుత్బుద్దిన్, బైక్ కానీ సునీత, ఓం ప్రకాష్, బ్యాంక్ కాలనీ అంగన్వాడి టీచర్, గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో హనుమాన్ భక్తులకు అన్నదానం

## మంత్రి సీతక్క హాజరు

**ములుగు జిల్లా ప్రతినిధి మే 05 ( పీపుల్స్ న్యూస్) :** ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో హనుమాన్ స్వామి మాలాధారులకు అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై భక్తులతో కలిసి పాల్గొన్నారు. హనుమాన్ మాలదారులకు భిక్ష వడ్డించారు అనంతరం మంత్రి సీతక్క వారితో కలిసి భిక్ష చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ, హనుమాన్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రామాలయం ప్రాంగణంలో భారీ రేకుల షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే గట్టమ్మ ఆలయం సమీపంలో భక్తుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని భారీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హనుమాన్ భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, భక్తుల సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మున్సిపల్ వార్డు సభ్యులు, హనుమాన్ మాలాధారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.









# అక్రమణాల పేరుతో పేదల దుకాణాలు తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయం చూపించాలి

**-- జీవనోపాధి కోల్పోవడంతో రోడ్డున పడ్డ నిరుపేదలు**
**-- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**బాలానగర్ మే 06 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో మంగళ వారం స్థానికుల ఫిర్యాదు మేరకు భరత్ నగర్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు పేరుతో నిరుపేదల జీవనాధారాలను ఏకపక్షంగా తొలగించవద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు."నిరుపేదల దుకాణాలను తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయంగా మరో చోట వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించి అప్పుడే దుకాణాలు తొలగించాలని అధికారులకు సూచించారు. తెల్లవారగానే జేసీబీలు పెట్టి రోడ్ల పక్కన ఉన్న చిరు వ్యాపారుల షెడ్లు, తోపుడు బండ్లు కూల్చివేయడం సరికాదు" అని సి యం సి కమీషనర్ సృజన్ కు ఫోన్ లో మాట్లాడి ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు. దుకాణాలు తొలగించే ముందు వ్యాపారులకు తెలియపరచి నోటీసులు ఇవ్వడము, సరి అయినా గడువు ఇవ్వటం ద్వారా అందులో విలువైన వస్తువులు, పని ముట్లులు తీసుకొని జాగ్రత్త పరుచుకొంటారు, తద్వారా కొంత నష్టపోకుండా ఉంటారు అని అన్నారు. సమీపంలోనే వెండింగ్ జోన్ లేదా మార్కెట్ సమీపములో కేటాయించాలి. పునరావాసం కల్పించిన తర్వాతే పాత దుకాణాలను తొలగించాలని రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి అని తెలిపారు."అభివృద్ధి అవసరమే, కానీ పేదల పొట్ట కొట్టి కాదు. 'గౌరవప్రదమైన అభివృద్ధి' జరగాలి. ఆక్రమణలు తొలగించండి, కానీ ముందు వారికి బతుకుదెరువు చూపించండని కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, ఉమావతి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా వన్యప్రాణుల వేటాడుతున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్) :** మక్తల్ అటవీ ప్రాంతాలలో ఎయిర్ గన్లతో అక్రమంగా వన్యప్రాణుల వేటాడుతున్న ఆరుగురు సభ్యుల ముఠాను కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (గోల్కొండ టీమ్) , అటవీ శాఖ అధికారులు సంయుక్త ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం...... హైదరాబాద్, అలీజాకోట్ల, మొహమ్మద్ ముజఫర్ హుస్సేన్ ఏ గుడ్డు (42), జద్చర్లకు చెందిన మీర్ అహ్మద్ అమీర్ (27), షూటర్, హైదరాబాద్, అలీజాకోట్ల అబ్దుల్లా బిన్ సహైన్ (27), అలీజా కోట్ల కు చెందిన మసూద్ బిన్ మొహమ్మద్ (43) , కె. శేఖర్ (38) లు హైదరాబాద్‌కు చెందిన ముజఫర్ హుస్సేన్ , అతని మిత్రులు వన్యప్రాణులను వేటాడటం అలవాటుగా మార్చుకున్నారు. మక్తల్ ప్రాంతానికి చెందిన కావలి శేఖర్ అడవిలో జంతువులు ఎక్కడ ఉన్నాయో వీరికి సమాచారం ఇచ్చేవాడు. వీరంతా కలిసి గత ఏడాది కాలంగా షాద్‌నగర్ మరియు మక్తల్ అటవీ ప్రాంతాలలో అనేకసార్లు వేట సాగించారు.ముఖ్యంగా జాతీయ పక్షి అయిన నెమలితో పాటు, అనేక జింకలను ఎయిర్ గన్లతో కాల్చి చంపి, వాటి మాంసాన్ని వండుకుని తినేవారు. వేటాడిన తర్వాత జంతువుల చర్మం, తలలు మరియు ఇతర అవశేషాలను జూరాల బ్యాక్ వాటర్స్ కాలువలో పడేసేవారు. నిందితుడు మీర్ అహ్మద్ అమీర్ తెలంగాణ రైఫిల్ అసోసియేషన్‌లో షూటర్ అయినప్పటికీ, తన




వద్ద ఉన్న లైసెన్సుడ్ ఆయుధాన్ని అక్రమ వేట కోసం ఉపయోగించేవాడు. కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (గోల్కొండ టీమ్) , అటవీ శాఖ అధికారులు సంయుక్త ఆపరేషన్‌లో ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 8,00,000 విలువ గల నాలుగు ఎయిర్ గన్లు, ఒక లైసెన్సుడ్ రైఫిల్, 20 తూటాలు , స్కార్పియో కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, హైదరాబాద్ ఈస్ట్ రేంజ్ వారికి అప్పగించారు.ఈ ఆపరేషన్ అడిషనల్ డిసిపి అందె శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ ఆర్. వెంకటేష్, ఎస్.ఐ. కె. వెంకటరమణ , గోల్కొండ జోన్




టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ద్వారా విజయవంతంగా నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్):** మహానగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)పై ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడంతో పాటు రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టే దిశగా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, అధ్యక్షతన టీజీఐసీసీసీలో మంగళవారం కీలక సమన్వయ సమావేశం జరిగింది. రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఐఏఎస్, హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ శ్రీ.వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్ ఐఎఫ్ఎస్ తో పాటు ఎన్‌హెచ్ఏఐ, జీహెచ్ఎంసీ, హెచ్‌జీసీఎల్, ఐఆర్బీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల ట్రాఫిక్ డీసీపీలు, అదనపు డీసీపీలు ఈ భేటీలో పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు. ముందుగా ఓఆర్ఆర్ నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రతినిధుల పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. రోడ్ సేఫ్టీపై తీసుకుంటున్నచర్యలు గురించి వివరించారు. అనంతరం హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలతోనే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని స్పష్టం చేశారు. నిత్యం సగటున 2.80 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తున్న ఈ మార్గంలో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం సగటున రోజూ ఐదారు ప్రమాదాలు జరుగుతున్నాయని, సమన్వయంతో పనిచేస్తూ వీటిని సున్నాకు తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నిబంధనలు ఉల్లంఘించే వారికి కేవలం చలాన్లు విధించడమే కాకుండా ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వాలని, అలాగే ఓఆర్ఆర్ పైకి ప్రవేశించే వాహనదారుల మొబైల్స్‌కు భద్రతా సందేశాలు పంపాలని సూచించారు. అత్యవసర సమయాల్లో రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ట్రాఫిక్ మార్షల్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు. బ్రేక్‌డౌన్ మినహా ఇతరత్రా కారణాలతో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్ పై వాహనాలను నిలుపకూడదని, అనివార్య పరిస్థితుల్లో ఆపాల్సి వస్తే తక్షణమే హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి.. తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకుని ఎడమ వైపు చివరి లేన్‌లో మాత్రమే నిలపాలని స్పష్టం చేశారు. గత నాలుగు నెలల గణాంకాలను పరిశీలిస్తే.. నిద్రమత్తు వల్ల 33 శాతం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల 25 శాతం, అతివేగంతో 15 శాతం, టైర్లు పేలడం వల్ల 14 శాతం ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాహనదారుల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వీటిని నివారించవచ్చని వివరించారు.అనంతరం రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, మాట్లాడుతూ ప్రమాదాల కట్టడికి తమ శాఖ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ముఖ్యంగా







వాహనాల ఫిట్‌నెస్, టైర్ల నాణ్యత తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఓఆర్ఆర్ పైనా రోడ్ సేఫ్టీపై ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో అదనపు సీపీ తప్సీర్ ఇక్బాల్, ఎన్‌హెచ్ఏఐ డీజీఎం పి. మీరా అనుష, ఎన్‌హెచ్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రవణ్ ప్రకాష్, హెచ్‌జీసీఎల్ సీజీఎం సి.హెచ్. పరమజ్యోతి, జీఎం ఎం. చంద్రశేఖర్, జీహెచ్ఎంసీ ఎస్ఈలు బి. నరేందర్ గౌడ్, డి. కిష్టప్ప, ఐఆర్బీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గిరిశ్వర్ మామిడన్న, సీనియర్ జనరల్ మేనేజర్ సి. సుధీర్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిస్వజిత్ సింగ్ లతో పాటు హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, అవినాశ్ కుమార్, మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ రెడ్డి, కె. మనోహర్. శ్రీనివాసులు, సైబరాబాద్ డీసీపీలు శేషాద్రిని రెడ్డి, సి.హెచ్. శ్రీనివాస్, ఎన్.కోటి రెడ్డి, పలువురు ట్రాఫిక్ అదనపు డీసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# పనీర్ శరీరానికి మేలే చేస్తుంది.. కానీ ఈ పొరపాట్లను చేయవద్దు..

శాకాహారంలో ప్రోటీన్ కోసం ఎక్కువ మంది ముందుగా గుర్తుకు తెచ్చుకునే ఆహారం పనీర్. కూరలు, స్నాక్స్, సలాడ్స్‌లో విరివిగా ఉపయోగించే ఇది పోషకాలతో నిండినదే. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే పనీర్‌ను ఎలా వండుతాం, ఎలా నిల్వ చేస్తాం, ఎంత మోతాదులో తీసుకుంటాం అన్నదానిపై దాని ప్రోటీన్ లాభం ఆధారపడి ఉంటుంది. కొన్ని చిన్న పొరపాట్లు దీని పోషక విలువలను తగ్గిస్తాయి. అధిక మంటపై పనీర్‌ను ఎక్కువసేపు వండడం ఒక సాధారణ తప్పు. అధిక ఉష్ణోగ్రత వల్ల పాలలోని ప్రోటీన్ల నిర్మాణం మారుతుంది. దీని వల్ల ప్రోటీన్ పూర్తిగా నశించకపోయినా, శరీరం దాన్ని సులభంగా గ్రహించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే పనీర్‌ను తక్కువ మంటపై సున్నితంగా వండడం మంచిది.డీప్ ఫ్రై..ఇక డీప్ ఫ్రై చేయడం కూడా మరో పెద్ద పొరపాటు. నూనెలో వేయించిన పనీర్ రుచిగా ఉన్నప్పటికీ, అది ఎక్కువ కొవ్వు, క్యాలరీలను చేరుస్తుంది. ఫలితంగా ప్రోటీన్-టు-కాలరీ నిష్పత్తి తగ్గుతుంది. అంటే ప్రోటీన్ లభించినా, అవసరానికి మించిన కొవ్వు శరీరంలో చేరుతుంది. అందుకే గ్రిల్ చేయడం, ఎయిర్ ఫ్రై చేయడం లేదా తక్కువ నూనెలో వేయించడం ఉత్తమ ఎంపికలు. మరొక ముఖ్యమైన విషయం పనీర్ నాణ్యత. మార్కెట్‌లో లభించే ప్యాకేజ్డ్ లేదా ప్రాసెస్ చేసిన పనీర్‌లో కొన్ని సందర్భాల్లో యాడిటివ్స్ ఉంటాయి, లేదా పాల ఘన పదార్థాలు తక్కువగా ఉంటాయి. అందువల్ల తాజాగా ఇంట్లో తయారుచేసిన పనీర్



లేదా నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేయడం మంచిది. నిల్వ కూడా ముఖ్యమే..పనీర్‌ను కేవలం మైదా లేదా రిఫైన్డ్ కార్బొహైడ్రేట్స్‌తో కలిపి తినడం కూడా ఒక పొరపాటు. ఇలాంటి ఆహారం త్వరగా ఆకలి పెరగడానికి కారణమవుతుంది. ఫలితంగా ప్రోటీన్ ఉపయోగం తగ్గుతుంది. పనీర్‌ను ఫైబర్ ఉన్న కూరగాయలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలతో కలిపి తింటే శరీరానికి మరింత ప్రయోజనం ఉంటుంది. ఇక పనీర్ నిల్వ విధానం కూడా చాలా ముఖ్యం. సరైన విధంగా నిల్వ చేయకపోతే అది త్వరగా పాడైపోవడం మాత్రమే కాదు, పోషక విలువ కూడా తగ్గుతుంది. ఫ్రిజ్‌లో నీటిలో ఉంచి రెండు రోజుల్లోపు ఉపయోగించడం మంచిది. బయట ఎక్కువసేపు ఉంచడం లేదా ఉష్ణోగ్రత మార్పులకు గురిచేయడం మంచిది కాదు.ఎంత మోతాదులో తీసుకోవాలి..అంతేకాకుండా పనీర్ మోతాదు విషయంలో కూడా జాగ్రత్త అవసరం. సాధారణంగా 100-150 గ్రాముల పనీర్ తీసుకోవడం సరిపోతుంది. ఇందులో సుమారు 18-20 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, ఇది శరీరానికి అవసరమైన ప్రోటీన్ వినియోగాన్ని తీరుస్తుంది. ఒకేసారి ఎక్కువగా తీసుకోవడం కంటే రోజంతా విభజించి తీసుకోవడం ఉత్తమం. పనీర్ ఒక మంచి ప్రోటీన్ వనరు అయినప్పటికీ, దాన్ని ఎలా వాడుతున్నామన్నదే ముఖ్యమైనది. చిన్నచిన్న అలవాట్లను సరిచేసుకుంటే పనీర్ ద్వారా పూర్తి పోషక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యకరమైన వంట విధానాలు, సరైన మోతాదు, మంచి నిల్వ పద్ధతులను పాటిస్తే పనీర్ నిజంగా డైట్‌లో ఉత్తమ ఆహారంగా మారుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఈనెల 11 12 తేదీలలో వెంకటాపూర్ మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్



**(వెంకటాపూర్) ములుగు జిల్లా ప్రతినిధి మే 05 (పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు సంబంధించిన వాలీబాల్ క్రీడాకారులు తమ యొక్క జట్లను మీ యొక్క గ్రామ పోలీసు అధికారి ద్వారా లేదా నేరుగా ఎస్ఐ వెంకటాపూర్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోగలరు మండల స్థాయిలో గెలుపొందినటువంటి ప్రధమ ద్వితీయ జట్లకు బహుమతి ప్రధానం చేసి ఈ రెండు జట్లను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది నటువంటి జట్లకు జిల్లా ఎస్పీ ద్వారా ప్రధమ ద్వితీయ బహుమతి ప్రధానం చేయబడుతుంది వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరు మీ యొక్క జట్ల వివరాలు నమోదు చేసుకోవడం కోసం వెంకటాపూర్ ఎస్సై ఫోన్ నెంబర్ 8 7 1 2 6 7 0 0 8 3 నెంబర్ కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

## అక్రమ పశువుల రవాణాపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు

పస్రా ఎస్సై తాజుద్దీన్




**ములుగు జిల్లా ప్రతినిధి మే 05 (పీపుల్స్ న్యూస్):** అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో గోవిందరావుపేట మండలంలో ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో, ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సోమలగడ్డ క్రాస్ వద్ద ఈ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి వాహనాలపై విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఈ నెల 27న జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు.చెక్‌పోస్ట్ వద్ద 24 గంటల నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. మూగజీవాలను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పశువులను కబేళాలకు తరలించే ప్రయత్నాలు చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## కో ఆప్షన్ నెంబర్ కు సహకరించిన వారికి కృతజ్ఞతలు.

**జిన్నారం, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్):** గడ్డపోతారం మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికలలో భాగంగా మాదారం గ్రామానికి చెందిన రైసా కా తున్ ఇబ్రహీం అలీ ఖాన్ కి ఇవ్వడం జరిగింది. కో ఆప్షన్ నెంబర్ కు సహకరించిన అధిష్టానానికి , మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ కి జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి కి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కి, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లకు మాదారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీ గణేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## బీఆర్ఎస్ పార్టీకి అంకితభావంతో పని చేసినందుకు నమ్మించి వంచించారు




**పటాన్ చెరు, పీపుల్స్ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మునిసిపాలిటీ లో కో ఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇస్తామని మోసం చేశారంటూ కన్నీళ్ల పర్యంతమైన బీఆర్ఎస్ నాయకురాలు సరితా శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలోను, బీఆర్ఎస్ పార్టీకి అంకితభావంతో పని చేసినందుకు నమ్మించి వంచించారంటూ బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

# హైడ్రాకు మరకలు..

## గ్రాండ్ సెవెన్ హిల్స్ హోటల్‌పై చర్యలు ఎక్కడ?

## హైడ్రాపై ప్రజల అనుమానాలు.?

**శేర్లింగంపల్లి : మే 5 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ఏర్పాటైన హైడ్రా పనితీరు ఒకప్పుడు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన తరుణంలో ప్రజల ప్రశంసలు హైడ్రా అందుకుంది. అయితే ఇటీవల హైడ్రా శాఖకు మరకలు అంటూ కుంటున్నాయి. ముఖ్యంగా పెద్దల ఆక్రమణల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా శేర్లింగంపల్లి మండలం మక్తా మెహబూబ్‌పేట్ గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. సర్వే నంబర్ 44లో సుమారు 68 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు భారీగా ఫెన్సింగ్ పనులు చేపట్టారు. ఖాళీ ప్రదేశాలను కబ్జా కాకుండా కాపాడేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు









తెలిపారు. అయితే అదే ప్రాంతంలో నిర్మాణం పొందిన 'గ్రాండ్ సెవెన్ హిల్స్' హోటల్‌పై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. చిన్నచిన్న ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించిన అధికారులు, ఈ భారీ నిర్మాణాన్ని తాకకుండా వదిలేయడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ప్రభుత్వ భూమికి చుట్టూ కంచె వేసినప్పటికీ, ఆ పరిధిలో ఉన్న హోటల్‌పై చర్యలు లేకపోవడం ప్రజల్లో అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ హోటల్‌కు వెనుక పెద్దల మద్దతు ఉందా అనే చర్చ కూడా సాగుతోంది.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో సమానత్వం అవసరమని స్థానికులు అభిప్రాయపడు తున్నారు. కొందరిపై కఠిన చర్యలు తీసుకుంటూ, మరికొందరిని వదిలేయడం సరికాదని వారు అంటున్నారు. హైడ్రా చర్యల్లో పారదర్శకత లేకపోతే ప్రజల నమ్మకం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో 'గ్రాండ్ సెవెన్ హిల్స్' హోటల్‌పై హైడ్రా అధికారులు ఎలా స్పంది స్తారు? చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? అనే అంశం ఆసక్తికరంగా మారింది. ఈ వివాదంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆప్‌లాగే టీఎంసీ అవినీతిమయమైంది.. తదుపరి టార్గెట్ అదే



**బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించింది. ఆ పార్టీ 206 స్థానాల్లో గెలిచి బెంగాల్‌లో తొలిసారిగా అధికారం చేపట్టబోతోంది. బీజేపీ తరఫున 2 స్థానాల్లో బరిలోకి దిగిన సువేందు అధికారి మరోసారి మమతా బెనర్జీని ఓడించారు. భవానిపూర్‌లో దీదీపై గెలిచిన ఆయన.. తన సొంత నియోజకవర్గమైన నందిగ్రామ్‌లోనూ గెలిచి పట్టు నిలుపుకున్నారు. ఈ సందర్భంగా సువేందు స్పందిస్తూ.. తమ తదుపరి టార్గెట్ ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలేనని అన్నారు. వచ్చే ఏడాది అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా భావిస్తున్న సమాజ్‌వాదీ పార్టీ అధినేతను ఉద్దేశించి.. మమతా బెనర్జీ, తేజస్వి యాదవ్, రాహుల్ గాంధీల పనైపోయిందని.. తర్వాతి వంతు అఖిలేశ్ యాదవేనని హెచ్చరికలు జారీచేశారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఆమ్ ఆద్మీ పార్టీతో పోల్చారు సువేందు. ఆప్‌లాగే టీఎంసీ కూడా అవినీతిమయమైందని, పతనం ఖరారైందని విమర్శించారు. 'మమత నేతృత్వంలోని టీఎంసీ పార్టీ.. కుటుంబ కేంద్రీకృతమైంది. ఆ పార్టీకి ఎలాంటి సిద్ధాంతాలు లేవు. ఆ కారణంగానే నందిగ్రామ్ ప్రజలు మరోసారి నన్ను గెలిపించారు. అక్కడ ముస్లిం ఓట్లన్నీ టీఎంసీ ఖాతాలోకే వెళ్లాయి. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులే నాకు ఓటు వేశారు. ఇది హిందువులు, బెంగాల్, ప్రధాని మోదీల విజయం. దీంతో దీదీ రాజకీయ బహిష్కరణ ఖాయమైంది' అని సువేందు చెప్పారు. త్వరలోనే టీఎంసీ ఎంపీలు బీజేపీలో చేరతారని ఆయన చెప్పుకొచ్చారు. ఇక తమ తదుపరి దృష్టి సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)పై కేంద్రీకరిస్తామని అఖిలేశ్ యాదవ్‌కు హెచ్చరికలు జారీచేశారు.

## కేంద్ర ఎన్నికల సంఘమే ప్రధాన విలన్.



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజె ంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమా వేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడారు.'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటి? అని ప్రశ్నించారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చేశారని అన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనపై కూడా దాడి చేశారని ఆరోపించారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్ట్‌గా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు.

# పంజాబ్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తోంది.. రాఘవ్ చద్దా ధ్వజం

**ఢిల్లీ, మే5 :** ఆమ్ ఆద్మీ పార్టీని వీడి ఇటీవలే భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరిన రాజ్య సభ సభ్యులు రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ (బుధవారం) ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని వారు ఈ సందర్భంగా రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. రాఘవ్ చద్దా ప్రధాన ఆరోపణలు. రాష్ట్రపతితో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రాఘవ్ చద్దా, పంజాబ్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరినందుకు తమను లక్ష్యంగా చేసుకుని పంజాబ్ ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించారు.




మాజీ క్రికెటర్, ఎంపీ హర్భజన్ సింగ్ నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు పోలీసుల సమక్షంలోనే 'దేశద్రోహి' అని రాశారని, ఇది అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజ్యసభ ఎంపీ, పద్మశ్రీ అవార్డు గ్రహీత రాజేంద్ర గుప్తాకు చెందిన ఫ్యాక్టరీకి పంజాబ్ ప్రభుత్వం నీటి సరఫరాను నిలిపి వేసి ందని, ఇది పారిశ్రామిక వేత్తల ను భయభ్రాంతులకు గురిచే యడమేనని అన్నారు. తమను, తమ మద్దతుదారులను సోషల్ మీడియాలో బెదిరించడానికి పంజాబ్ ప్రభుత్వం ప్రత్యేక ఏజెన్సీలను నియమించిందని రాష్ట్రపతికి వివరించారు. అయితే, ఇటీవల ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు (రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ, స్వాతి మలివాల్) బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఇది పంజాబ్ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలోనే పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ రాష్ట్రపతిని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ ప్రభుత్వానికి, బీజేపీలో చేరిన ఆప్ ఎంపీలకు మధ్య యుద్ధం ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి తమను ఇబ్బంది పెడుతున్నారని రాఘవ్ చద్దా బృందం ఆరోపిస్తుండగా, ఇది ప్రజల తీర్పునకు ద్రోహం అని ఆప్ వాదిస్తోంది. ఈ వ్యవహారంలో రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని ఉత్కంఠగా మారింది.

## తమిళనాడు సీఎం ఎం.కే. స్టాలిన్ రాజీనామా



**చెన్నై (తమిళనాడు), మే 5:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం పరాజయం పాలైన నేపథ్యంలో.. ము ఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీ నామా చేశారు. (మంగళవారం) మధ్యాహ్నం ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వ నాథ్ అర్లేకర్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. స్టాలిన్ రాజీనామాను గవర్నర్ వెంటనే ఆమోదించారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకూ ఆపద్ధర్మ ముఖ్య మంత్రిగా కొనసాగాలని గవర్నర్ ఆయన్ని కోరారు. తాజాగా జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వం లోని 'తమిళగ వెట్రి కజగం' (ఎఖ) పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 234 అసెంబ్లీ స్థానాలకు గాను.. ఎఖ 108 స్థానాలను కైవసం చేసుకోగా.. అధికారంలో ఉన్న ఐవీఖ కేవలం 59 స్థానాలకే పరిమితమైంది. ఒక భారీ కుదుపుగా, ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొలత్తూరులో అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజీనామా అనంతరం స్టాలిన్ 'శ' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. 'ప్రజల తీర్పును శిరసావహిస్తున్నాను. గత ఐదేళ్లలో డీఎంకే ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసింది. మా కూటమికి మద్దతు తెలిపిన కోట్లాది మంది ఓటర్లకు కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు డీఎంకే మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలతో స్టాలిన్ బుధవారం సమావేశం కానున్నారు.

## కేజ్రీవాల్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ, మే 05:** ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేసులో ఢిల్లీ హైకోర్టు మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. కేజ్రీవాల్ తరఫున వాదనలు వినిపించేందుకు ముగ్గురు సీనియర్ అమికస్ క్యూరీలను ఢిల్లీ హైకోర్టు నియమించింది. నిందితులు విచారణకు సహకరించకపోయినా న్యాయ ప్రక్రియ ఆగదని ఈ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులు తమ వాదనలు వినిపించడానికి నిరాకరించినప్పుడు.. కోర్టుకు సహాయం చేయడానికి నిష్పాక్షిక న్యాయవాదుల నియామకం చేస్తుందని కోర్టు వివరించింది. అమికస్ క్యూరీల నియామకం తర్వాతే సీబీఐ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరపనుంది. మద్యం పాలసీ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఉత్కంఠ కొనసాగుతుంది. ఈ కేసు విచారణలో జడ్జి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆప్ నేతలు ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆరోపించారు. దీంతో ఈ కేసు విచారణకు హాజరుకాకూడదని వారిద్దరు నిర్ణయించారు. ఆ క్రమంలో జస్టిస్ స్వర్ణ కాంత్ శర్మ బెంచ్‌ను వీరు బహిష్కరించిన విషయం విదితమే. ఈ కేసును విచారిస్తున్న ధర్మాసనంలోని న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత్ శర్మపై కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

## పనిమనిషి టు ఎమ్మెల్యే బంగాల్ ఎన్నికల్లో కలితా మాఝీ సంచలనం

**బంగాల్:** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించింది. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కంచుకోటను బద్దలు కొట్టింది. 15 సంవత్సరాల తృణమూల్ పాలనకు చరమగీతం పాడింది. అయితే ఈ ఎన్నికల ఫలితాల్లో అనేక సంచనాలు నమోదు అయ్యాయి. అందులో బీజేపీ నాయకురాలు కలితా మాఝీ విజయం ఒకటి. ఎందుకంటే ఇళ్లలో పనిమనిషిగా పనిచేస్తూ నెలలో కొద్దిగా వచ్చే జీతంతో జీవనం సాగిస్తున్న కలితా ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై ఏకంగా 12వేలకుపైగా ఓట్ల తేడాతో జయకేతనం ఎగురవేశారు. ఈ క్రమంలో కలితా మాఝీ ఎదుర్కొన్న రాజకీయ సవాళ్లేంటి ఆమెకు మొదటిసారే విజయం వరించిందా? తదితర విషయాలు తెలుసుకుందాం. రెండోసారి దక్కిన విజయంబంగాల్‌లోని ఔస్‌గ్రామ్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా కలితా మాఝీ బరిలో




దిగారు. ఆమెకు 1,07,692 ఓట్లు పడ్డాయి. తన ప్రత్యర్థి, టీఎంసీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామా ప్రసన్న లోహర్‌కు 95157 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో శ్యామా ప్రసన్నపై 12,535 ఓట్ల తేడాతో కలిత గెలుపొందారు. 2021లో జరిగిన బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కలిత పోటీ చేశారు. అయితే టీఎంసీ అభ్యర్థిపై 11వేలకుపైగా ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యా రు. ప్రస్తుత ఎన్నికల్లోనూ కలితపై నమ్మకంతో ఔస్‌గ్రామ్ నుంచి మరోసారి ఆమెను బీజేపీ బరిలోకి దింపింది. ఈసారి మాత్రం కలితా మాఝీ సత్తా చాటి ఘనవిజయం సాధించారు. నెలకు రూ.2500 జీతంపూర్వ బర్ధమాన్ జిల్లా లోని గుస్కారా మున్సిపాలిటీకి చెందిన కలితా మాఝీకి ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదా వారసత్వం లేదు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె వద్ద తగినన్నీ ఆర్థిక వనరులు కూడా లేవు. క్రియాశీల రాజకీయాల్లోకి రాకముందు కలిత నాలుగు ఇళ్లలో పనిమనిషిగా పనిచేస్తూ నెలకు కేవలం రూ.2,500 సంపాదించేవారు. దాంతోనే కుటుంబాన్ని పోషించుకునేవారు. అటువంటి కలితా మాఝీకి బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించింది. కలిత సాధారణ జీవిత నేపథ్యం, స్థానికంగా ఉన్న బలమైన సంబంధాల కారణంగా ఎన్నికల ప్రచార సమయంలో ఆమె అభ్యర్థిత్వం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికల్లో స్థానిక ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని నమోదు చేశారు. అంత ఈజీగా గెలుపు రాలేఅయితే కలితా మాఝీకి ఈ విజయం అంత సునాయాశంగా రాలేదు. ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను స్వయంగా కలిసేందుకు ఇంటింటికీ తిరిగారు. కఠోరంగా శ్రమించారు. స్థానాలకు చేరుకోగలిగే ఏకైన వేదిక భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. కలితా మాఝీది ఒక స్ఫూర్తిదాయకమైన కథని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన కలితా మాఝీకి అభినందనలు తెలియజేశారు.

# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !




దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్యం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు.భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది.

రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ము తారు. అందుకు కఠినమైన

# అన్నిరకాల దౌర్జన్యాలు చేశారు

**తనపై కూడా దాడికి తెగబడ్డారు**


**ఫేస్‌బుక్ పేజీలో మమత ఫోన్‌కాల్ ఆడియో**



**కోల్‌కతా,మే5:** కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వ లేదన్నారు. భబానీపూర్‌లో కౌంటింగ్ పక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్ లకు తరలించారని, తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రం, బీజేపీ ఆదేశాల ప్రకారమే ఎన్నికల సంఘం, సీఆర్పీఎఫ్, స్థానిక ఎన్నికల అధికారులు వ్యవహరించినట్లు మమతా బెనర్జీ విమర్శించారు. ఓటర్ రోల్స్‌లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. బలవంతంగా ఓట్లను చోరీ చేశారన్నారు. అన్ని ఆధారాలను డాక్యుమెంట్ చేశామని, వాటిని కోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు.ఇది బీజేపీ విజయం కాదు, అనైతిక గేమ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయని తేలింది. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు.

# ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

**• టివికె చేతిలో ఒక్క ఓటుతో ఓడిన పెరియకరుప్పన్**



**చెన్నై,మే5:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు.తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టీవీకే నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుప్పత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ నేత కేసీ తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 29,054 ఓట్లు పోలయ్యాయి.

# సామాన్యులను అక్కున చేర్చుకున్న ఓటర్లు

**• ప్రజల్లో ఆదరణతో బెంగాల్లో పనిమనిషి గెలుపు**



**కోల్‌కతా,మే5:** పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఓ మహిళ విజయం ఆసక్తికరంగా మారింది. భాజపా తరఫున పోటీ చేసిన కలితా మాఝీ అనూహ్యంగా రాజకీయ యవనికపై దూసుకు వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. ఓ సామాన్యురాలని చట్టసభకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిదే అని చెప్పకతప్పదు. ఔస్‌గ్రామ్ నియోజకవర్గంలో ఆమె గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్లతో విజయం సాధించారు. మాఝీ.. గతంలో పలు ఇళ్లల్లో పనిమనిషిగా పనిచేశారు. నెలకు రూ.2,500 సంపాదించేవారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ.. తన మంచితనంతో ఆమె ఇంతటి భారీ విజయాన్ని సాధించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గుస్కారా మున్సిపాలిటీకి చెందిన మాఝీ రాజకీయాల్లోకి రాకముందు పలు ఇళ్లల్లో సహాయకురాలిగా పని చేశారు. 2021 ఎన్నికల్లో భాజపా ఆమెకు సీటు ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభేదానంద థాండర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ స్థానికులతో ఆమెకున్న సంబంధాలపై విశ్వాసంతో భాజపా మరోసారి తాజా ఎన్నికల్లో అవకాశం ఇవ్వడంతో ఈసారి ఆమె తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. సాధారణ పౌరులు సైతం ఎన్నికల్లో విజయం సాధించవచ్చని నిరూపించారు. మాఝీ విజయం బెంగాల్ రాజకీయాల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పును సూచిస్తోంది. మరోవైపు తమిళనాడులోనూ ఓ ఆటో డ్రైవర్ టీవీకే తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యాడు. టీవీకే అధినేత విజయ్ కారు డ్రైవర్ కుమారుడు కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించాడు. పలుచోట్ల పలు రకాలుగా వార్తలు వస్తున్నాయి.

# రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

**• కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై బిజెపి స్పష్టత • సిఎం అభ్యర్థిని ఎంపికచేయనున్న అధిష్టానం**

**కోల్‌కతా,మే5:** పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు అందజేయ నున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్. రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు మమత తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఇదిలావుంటే బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మీ పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

# ఎమ్మెల్యే టి రామ్మోహన్ కలిసిన సిఐ కొండల్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా మే 6**పరిగి డివిజన్ హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో పరిగికి బదిలీ పై వచ్చిన నూతన సిఐ కొండల్ రెడ్డి గారు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండల్ రెడ్డి గారికి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పరిగి నియోజక వర్గంలో శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# గుడుంబా తయారీపై పోలీసుల ఉక్కుపాదం : ఎస్సై సుబ్బారావు

**తిర్యాణి గంభీరావుపేటలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి**






**తిర్యాణి** తిర్యాణి: గుడుంబా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని తిర్యాణి ఎస్సై సుబ్బారావు హెచ్చరించారు.మంగళవారం సాయంత్రం గంభీరావుపేట గ్రామంలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న మేడి పెద్దులు ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 500 లీటర్ల బెల్లం పానకాన్ని, తయారు చేసి ఉన్న గుడుంబాను గుర్తించి ధ్వంసం చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాంఅని ఎస్ఐ హెచ్చరించారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ శంకర్ శివకుమార్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల.పట్టణానికి చెందిన 55 మందికి సీఎం సహాయ నిధి





**జగిత్యాల** పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల.పట్టణానికి చెందిన 55 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 17లక్షల 4వేల 500 రూపాయల విలువగల చెక్కులను,180 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం లో భాగంగా మంజూరైన 2 కోట్ల 10 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఈ కార్యక్రమంలో సమీండ్ల వాణి శ్రీనివాస్, కమిషనర్ సత్య ప్రణవ్, ఎమ్మార్వో రామ్మోహన్,సూవీజ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, PCC సెక్రటరీ బండ శంకర్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ నాయకులు,మున్సిపల్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ పేట్ పోస్టల్ ఉద్యోగి పెద్ది అంజన్నకు ఘన సన్మానం

**పెంచికల్ పేట్, మే 05:** మండల కేంద్రంలోని పోస్టల్ విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన పెద్ది అంజన్న ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.పెద్ది అంజన్న గారు పోస్టల్ శాఖలో విధులు నిర్వహిస్తూ.. వృద్ధాప్య పింఛన్ల పంపిణీలోనూ, ఉత్తరాల బట్వాడాలోనూ ప్రజలకు ఎంతో చేరువయ్యారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధతను మెచ్చుకుంటూ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనను శాలువాతో కప్పి, జ్ఞాపికను అందజేసి ప్రత్యేకంగా గౌరవించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను సామాన్య ప్రజలకు చేరవేయడంలో అంజన్న గారు చేసిన కృషి



చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా ఆయన శేష జీవితం సుఖశాంతులతో గడవాలని ఆకాంక్షిం



చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పలు అవగాహనా కార్యక్రమాల్లో పాల్గొన్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్,ఐపీఎస్

**కోహెడ(సిద్దిపేట జిల్లా)మే 05:**సిద్దిపేట జిల్లా ప్రజలకు పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి,స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన "మన పోలీస్ – మన ఊరు" కార్యక్రమంలో భాగంగా నేడు కోహెడ గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్,ఐపీఎస్ సందర్శించారు.గ్రామానికి విచ్చేసిన సీపీకి గ్రామ మహిళలు కోలాటాలతో,కళాకారులు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్లో పరిధిలో ఏర్పాటు చేసిన 30 సిసిటివి కెమెరాలను,సిసిటివి కెమెరాలను సీపీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సి.పి.సందర్శించి నిబంధనలు మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకత థీమ్‌తో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు.ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.అన్ని గ్రామాలకు వాలీబాల్ కిట్లు అందచేత చేశారు.పోలీస్ బృందం మరియు గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు.ఒగ్గు కళాకారుల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై కథా రూపంలో అవగాహన కల్పించగా పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా వివరించారు.పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.ఈ సందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..”ఏప్రిల్ 1న ప్రారంభమైన 'మన పోలీస్ – మన ఊరు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది పోలీసులు అంటే బయట వ్యక్తులు కాదు,మన పోలీస్ అనే భావన ప్రజల్లో




కలగాలి.గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తినా నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలి.పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోవడం,డ్రగ్స్,మద్యం అలవాట్లు వంటి సమస్యలపై మాకు వినతులు వస్తున్నాయి.వీటన్నింటికీ గ్రామస్తులతో కలిసి పరిష్కారం కనుగొంటాం.మూస పద్ధతిలో కాకుండా ఒగ్గు కథలు,పాటలు మరియు వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు,మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని నమ్ముతున్నాం.పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా,ప్రజల్లో అవగాహన కల్పించాలని చూస్తున్నామని,గ్రామ పెద్దలు యువత దారి తప్పకుండా చూసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్,కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీపీ విజ్ఞప్తి చేశారు.తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత





శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ ఎఆర్ సుభాష్ చంద్రబోస్,స్థానిక ఏసిపి సదానందం,స్థానిక హుస్నాబాద్ సి ఐ శ్రీను,స్థానిక ఎస్ఐ,కోహెడ ఎస్సై అభిలాష్ పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి గారు మరియు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గారితో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు.

**నిజామాబాద్** బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు మద్దతు ధర రాకపోవడంతో పాటు కనీసం ధాన్యం కొనుగోలు కూడా చేయడం లేదని కడుపు మండి రోడ్డు ఎక్కారు. నిన్నటి వరకు సోయి లేదు..పూడూరు లో రైతుల ధర్నా తో అధికారుల్లో చలనం వచ్చింది.. గతేడాది జగిత్యాలలో 4 లక్షల ధాన్యం సేకరణకు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 20 వేలు క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. నిజామాబాద్ లో 7 లక్షల లక్ష్యం అయితే 4 లక్షలు కొనుగోలు చేశారు.వరి ధాన్యం, మొక్క జొన్న కొనుగోలు కు కనీసం ముందస్తు ప్రణాళిక లేదు. రైతు లు రోడ్డు ఎక్కడానికి కారణం మీరు కాదా అని నిలదీశారు.గత ప్రభుత్వం పరిమితి పై ఆంక్షలు లేకుండా కొనుగోలు చేశారు.రెండు వారాలు గడుస్తున్న మొక్క జొన్న ఎక్కడికక్కడ నిల్వ ఉంది.గత ప్రభుత్వంతో పోలిక ఏమిటి. రైతు బంధు పది వేలు ఇచ్చారు.దావ వసంత సురేష్ గారు మాట్లాడుతూ... ఎక్కడైతే ప్రజలకు సమస్య ఉత్పన్నమవుతదో సమస్య పరిష్కారం కోసం ప్రతిపక్షంలోఉన్న అధికారపక్షంలో ఉన్న జీవన్ రెడ్డి గారు అక్కడ ఉంటారని అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో ఉన్న నాయకుడు న్యాయం కోసం విమర్శిస్తారనే ప్రాథమిక సూత్రం కూడా తెలియని



ఎమ్మెల్యేలు అని అన్నారు.
తెలంగాణ సాధించిన కేసీఆర్ గారు వల్లే రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఆరుగాలం కష్టపడ్డ రైతుల కల్లాల్లో వడ్లు కోనే తెలివి లేదు. రైతు పక్షపాతి ప్రభుత్వం అంటే వడ్లు వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అన్నారు. పెన్షన్ల కోసం ప్రభుత్వ కార్యాల చుట్టూ తిరగడం యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టడం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమ అని అన్నారు. బ్యాంకులను రైతుల ఇళ్లల్లోకి పంపించి ఆస్తులు జప్తు చేసిన ప్రభుత్వం ఏదో పార్టీ ఏదో



ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి బిఆర్ఎస్ పార్టీ పెట్టిన బిక్ష తో మూడుసార్ల ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ మీద గెలిచి ఇప్పుడు ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్ళినప్పుడు లేని తప్పు, మీరందరూ కలిసి పెట్టిన మానసిక క్షోభ తో హింసిస్తే చాలావరకు ఓపిక బట్టి కేసీఆర్ గారు హక్కున చేర్చుకొని తెలంగాణ పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారని అన్నారు.ఆర్ గ్యారంటీలు 420 హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారు కాబట్టే ప్రజలందరూ రేవంత్

# సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభావం... ఫలితాల్లో స్పష్టమైన ప్రతిఫలనం

**కేరళ ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్‌కు బలమైన సంకేతం**
**ఈ విజయం... కాంగ్రెస్ శ్రేణుల్లో ఎనర్జీ బూస్ట్**
**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**మే 05:**కేరళలో యూడీఎఫ్ కూటమి సాధించిన ఘన విజయం ప్రజా తీర్పుకు స్పష్టమైన నిదర్శనమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి లభించిన అపార ఆదరణ ఈ ఫలితాల్లో ప్రతిఫలించిందని, ఈ విజయం చారిత్రాత్మక మలుపు అని అడువాల జ్యోతి లక్ష్మణ్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై ప్రజలు మరోసారి నమ్మకం వ్యక్తం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, దాని నాయకత్వంపై ఉంచిన నమ్మకం ఈ ఫలితాల ద్వారా



స్పష్టమైందని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారానికి లభించిన అపార ఆదరణ ఈ విజయానికి ప్రధాన కారణమని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ విధానం ఫలితాన్ని అందించిందని ఆమె అన్నారు. ఈ విజయాన్ని చారిత్రాత్మక మలుపుగా అభివర్ణిస్తూ, యూడీఎఫ్ కూటమి నాయకత్వం సమన్వయంతో, కృషితో సాధించిన ఫలితమని కొనియాడారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇది ఒక కీలక సూచికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.అలాగే, ఈ గెలుపు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతుందని, రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు...

# కార్మికులు కార్మిక శాఖ గుర్తింపు కార్డులు పొందాలి....

**రాయికల్:** అసంఘటిత కార్మికులు తప్పని సరిగా తమ వివరాలు నమోదు చేసుకుని లేబర్ కార్డు పొందాలని, తద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.. రాయికల్ పురపాలిక కార్యాలయంలో మంగళవారం మెట్పల్లి కార్మిక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో లేబర్ కార్డుల నమోదు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.. ఈనెల 10 వరకు మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెట్పల్లి అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి కృష్ణ సాగర్ అన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి ,మచ్చ శేఖర్, తోపరపు సురేష్, వేముల రాము తదితరులున్నారు..





# చేయకపోతే..!

గడియారాన్ని ఆపితే..
సమయం ఆగదు
పుస్తకం కొంటే..
జ్ఞానం కలగదు
ప్రయాణాన్ని ఆపితే..
గమ్యం దరి చేరదు
నిద్ర లేవకపోతే..
తెల్లారడం ఆగదు
ఆశ పడకపోతే..
అనుకున్నది దొరకదు
పోటీలో నిలవకపోతే..
గెలుపు వరించదు
చేయూత ఇవ్వకపోతే..
చెలిమి ఆస్తి పెరగదు
కులాయిని ఆపితే..
నీళ్లు అయిపోవు
సాధన చేయకపోతే..
లక్ష్య కౌగిలి వీలుకాదు
నిన్ను నువ్వు ఇష్టపడకపోతే..
ఆత్మ విశ్వాసం పెరగదు
ఔషధంపై అలిగితే..
ఆరోగ్యం వరించదు
జీవనయానం ఆపితే..
సాఫల్యత సిద్ధించదు !

మధుపాళీ

## రామకృష్ణమాచార్యులు శ్రీ స్వామి వారి అలంకారం నిమిత్తం రాగి లోహంతో చేయబడిన కిరీటము, కర్ణపత్రములు, కంట హారము వస్తువులకు బంగారు పూత పోయబడినవి సమర్పించుట జరిగినది



**ఎన్టీఆర్ డిస్టిక్ మే.5**జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వాస్తవ్యులు తిరునగరి చెన్నకృష్ణమాచార్యులు శకుంతల జ్ఞాపకార్థం వారి కుమారుడు రామకృష్ణమాచార్యులు శ్రీ స్వామి వారి అలంకారం నిమిత్తం రాగి లోహంతో చేయబడిన కిరీటము, కర్ణపత్రములు, కంట హారము వస్తువులకు బంగారు పూత పోయబడినవి సమర్పించుట జరిగినది అని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుమ్మా వెంకటేష్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు తెలియజేసియున్నారు.

## నాయి బ్రాహ్మణ కులం సంఘం ఆధ్వర్యంలో తిరుపతమ్మ అమ్మవారికి కులం బోనాల సమర్పించడం జరిగింది




**ఎన్టీఆర్ డిస్టిక్ మే 5**పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున గ్రామంలోని వేచి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి ఈరోజు మంగళవారం నాయి బ్రాహ్మణ కులం తరపున నాయి బ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షులు కొలిపాక బ్రహ్మం ఆధ్వర్యంలో ఈరోజు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి కులం బోనాల సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థాన నాయి బ్రాహ్మణులు పెనుగంచిప్రోలు గ్రామ నాయి బ్రాహ్మణులు మహిళలు పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## పెదపాడు శాఖ గ్రంధాలయంలో ఆటల పోటీలు





**ఏలూరు జిల్లా :**పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 5న. మంగళవారం విద్యార్థిని విద్యార్థుల కు రిసోర్స్ పర్సన్ గుంటూరు శ్రీనివాసరావు కె. రామగోపాల కృష్ణమూర్తి రచించిన "తెలుగు వ్యాకరణం" లోని సంజ్ఞలు - సంకేతములు,అర్ధకములు, సంస్కృత సంధులు,తెలుగు సంధులు, సమాసములు,కర్మ ధారయ సమాసము,ఛందస్సు, ప్రాసలు, అలంకారములు, అర్ధలంకారములు గురించి విపులంగా అర్థమయ్యే రీతిగా తెలియపరచి,విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడుగుట జరిగినది.అనంతరం రిసోర్స్ పర్సన్ అట్లూరి సతీష్ నారం శెట్టి ఉమామహేశ్వరరావు రచించిన తెలివైనవాడు అనే పుస్తకంలోని దిద్దుకున్న పొరపాటు-అందరూ ఒకటే" అనే కథలను విద్యార్థులచే చదివించడం,పుస్తక పఠనం చేయించడం జరిగినది. తర్వాత ఇండోర్ గేమ్స్ క్యారమ్స్,లూడో ఆటలు ఆడించి, వినోదం కొరకు బాలికలచే వివిధ పాటలకు డాన్స్ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు,24 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది.పాల్గొనిన విద్యార్థిని,విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినదని తెలియజేశారు.

## కార్ల్ మార్క్స్ జీవితం ఆదర్శప్రాయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు.




**ఏలూరు జిల్లా :**కార్ల్ మార్క్స్ జీవితం ఆదర్శప్రాయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు కార్ల్ మార్క్స్ 208వ జయంతి సందర్భంగా చింతలపూడి సిపిఐ కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మన కృష్ణ చైతన్య నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్ల మార్క్స్ జీవితం ఆదర్శం అని ప్రపంచ మేధావుల్లో ఒకరైన ఆయన ప్రపంచంలో జరుగుతున్న కార్మిక వ్యవస్థ దోపిడీపై ఆయన పరిశీలన చేసి పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికుడు పడుతున్న శ్రమ దోపిడీపై ఆయన రాసిన దాస్ కాపిటల్ గ్రంథం ప్రపంచంలో కార్మికుల శ్రమను ఏ విధంగా దోచుకుం టున్నారు ప్రపంచానికి తెలిపారని అదే విధంగా కమ్యూనిస్టు ప్రణాళికను రూపొందించారని ప్రపంచంలో కమ్యూనిస్టు వ్యవస్థను నిర్మించడం కోసం కమ్యూనిస్టు ప్రణాళికను రూపొందించారని ఈరోజు ప్రపంచానికి దిక్సూచి కార్ల మార్క్స్ రచించిన గ్రంథాలే అని ఆయన అన్నారు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు సహాయ కార్యదర్శి దంతా కృష్ణ కంచర్ల గురవయ్య ఎస్కే మస్తాన్ మార్త అమ్ములు వెంకటేశ్వరరావు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్లకు మద్దతు ఇవ్వలేమా !

**(మే 06న "అంతర్జాతీయ ఆహార రహిత (నో డైయట్) దినోత్సవం" సందర్భంగా)**

'బాడీ షేమింగ్' లేదా 'శరీర అవమానం' లేదా 'శరీర నింద' అనే దురాచారం నేటికీ సమాజంలో కనిపిస్తున్నది. మహిళలు బాడీ షేమింగ్ కారణంగా మహిళలు నిత్యం ఎంతో మనోవేదనకు లోనవుతుంటారు. లావుగా ఉందని, బక్కగా ఉందని, నల్లగా ఉందని, అందవిహీనంగా ఉందని పలు రకాలుగా మహిళలను వేధించే దుర్మార్గులు మనకు కనిపిస్తారు. ఇలాంటి బాడీ షేమింగ్ ప్రభావంతో మన ఆహారపు అలవాట్లు కూడా ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. మన శరీర రూపం, పరిమాణం, రంగు లాంటివి మన చేతిలో ఉండవు. పుట్టుకతో, జన్యుపరమైన కారణాలతో మన శరీర నిర్మాణం ఆధారపడి ఉంటాయి. ఇలా నిత్యం కామెంట్లు వినే మహిళలు తమ ఆహార నియమాలను పాటిస్తూ, ఉపవాసాలు లేదా ఆహారం తీసుకోకపోవడం కూడా జరుగుతోంది. ఇలాంటి విపరీత సంఘటనలను నివారించడానికి ప్రతి ఏటా 06 మే రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ ఆహార రహిత దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ నో డైయట్ డే" పాటించడం 1992 నుంచి కొనసాగుతోంది.

అంతర్జాతీయ ఆహార రహిత దినోత్సవం:
శరీర ఆకార స్వీకరణ, వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, సంపూర్ణ ఆరోగ్యం పొందడం, నిర్బంధ రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరం మే 6వ తేదీన "అంతర్జాతీయ ఆహార రహిత దినోత్సవం (ఇంటర్నేషనల్ నో డైయట్ డే)"ను పాటిస్తున్నాయి. ఈ వార్షిక ప్రపంచ కార్యక్రమం శరీర సానుకూలత, ఆత్మ ప్రేమ, నిర్బంధ ఆహార సంస్కృతి యొక్క హానికరమైన ప్రభావాలను సవాలు చేయడంపై దృష్టి పెడుతుంది. ఈ రోజు శరీర బరువు వివక్ష, లావు పట్ల భయం, నిర్బంధ ఆహార నియమాల వల్ల కలిగే ప్రమాదాలను ఎత్తి చూపుతుంది. ఇది ఆహార సంబంధిత రుగ్మతలు, బరువు సంబంధిత శస్త్రచికిత్సల బారిన పడిన వారికి నివాళులర్పిస్తుంది. ఈ రోజు వ్యక్తులు తమ శరీరాలను ఉన్నది ఉన్నట్లుగా అభినందించేలా ప్రోత్సహిస్తూ, ఆత్మ ప్రేమను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

ఇంటర్నేషనల్ నో డైట్ డే చరిత్ర:
అంతర్జాతీయ ఆహార రహిత దినోత్సవాన్ని 1992లో యూకేకు చెందిన స్త్రీవాది మేరీ ఇవాన్స్ యంగ్ స్థాపించారు. ఆమె స్వయంగా అనోరెక్సియాతో పోరాడిన తర్వాత, ప్రమాదకరమైన డైటింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి, శరీర ఆకృతి స్వీకరణను ప్రోత్సహించడానికి దీనిని ప్రారంభించారు. మేరీ ఇవాన్స్ తన స్నేహితులను 'ఆ డైట్‌ను వదిలేయండి' అని ఆహ్వానించారు, దీనికి ప్రజల నుండి, ముఖ్యంగా మహిళల నుండి భారీ ప్రశంసలు లభించాయి. ఇది కఠినమైన డైటింగ్‌కు విరామం ఇవ్వాలని, బరువు గురించి అవమానించడం ఆపమని, ఆరోగ్యకరమైన శరీరాలు అన్ని ఆకారాలు, పరిమాణాలలో ఉంటాయని గుర్తించమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. ఇది సామాజిక సౌందర్య ప్రమాణాలను, అవాస్తవ అంచనాలను సవాలు చేయమని కూడా పిలుపును ఇస్తుంది. అంతర్జాతీయ నో డైట్ దినోత్సవ కార్యకలాపాలలో బాడీ-పాజిటివ్ పిక్నిక్‌లు, వర్చువల్ ప్యానెల్ చర్చలు, కళాత్మక వ్యక్తీకరణలు, ఆనందకరమైన ఉద్యమాలు, విద్యాపరమైన చలనచిత్ర ప్రదర్శనలు, మద్దతు కోసం స్వచ్ఛంద సేవ, దుస్తుల మార్పిడి కార్యక్రమాలు, న్యాయవాద లేఖల రచనలు, వ్యాపార సహకారాలు, కృతజ్ఞతా జర్నలింగ్ వంటివి ఉంటాయి.

అంతర్జాతీయ నో డైట్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత:
అంతర్జాతీయ ఆహార రహిత దినోత్సవాన్ని మీ శరీరాన్ని ఉన్నది ఉన్నట్లుగా, దాని ప్రత్యేకతను, అందాన్ని అంగీకరిస్తూ జరుపుకుంటారు. శారీరక బరువుకు సంబంధించిన హానికరమైన ప్రభావాలు, వైద్య విధానాల గురించి అవగాహన కల్పించడానికి ఈ రోజు ఉద్దేశించబడింది. స్వీయ-అంగీకారానికి చిహ్నంగా, మీకు నచ్చిన, అపరాధ భావన లేని భోజనం లేదా స్నాక్స్‌ను ఆస్వాదించండి. మానసిక - శారీరక ఆరోగ్యంపై డైట్ సంస్కృతి యొక్క హానికరమైన ప్రభావం గురించి మనం అవగాహన పెంచుకోవాలి. ఆహార సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్న వారిని గౌరవించడంతో పాటు వారికి మద్దతు ఇవ్వడానికి, ఆహారం మరియు స్వీయ-ప్రతిబింబంతో ఆరోగ్యకరమైన సంబంధాలను ప్రోత్సహించడానికి కూడా ఈ రోజు ఒక వేదికను అందిస్తుంది. శరీర వైవిధ్యాన్ని గుర్తించి, డైట్ కల్చర్‌పై పోరాడి, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించి, ఆహార సంబంధిత రుగ్మతలపై అవగాహన పెంచుదాం. ఈ రోజు శారీరక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, శారీరక వ్యాయామాలను కొనసాగించడం, సమతుల్య పోషకాహారం తీసుకోవడం, మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవడం, శరీర రూపానికి సంబంధించిన ఇతర రుగ్మతలపై అవగాహన కల్పించడం నిరంతరం కొనసాగాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# తమిళనాడులో "విజిల్ విజయ్" కేతనం

తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ తమిళ నటుడు విజయ్ నేతృత్వంలోని టివికె (తమిళగ వెట్రి కజగం) పార్టీ సంచలనం సృష్టించింది. కడపటి వార్తల ప్రకారం 234 సీట్లు ఉన్న తమిళనాడు అసెంబ్లీకి టివికె పార్టీ 107 స్థానాల్లో గెలిచి విజయకేతనంతో విజిల్ ఊదింది. ఇప్పటి వరకు తమిళనాట రాజకీయంగా ఉంటున్న డియంకె కూటమికి 73, ఏఐఏడిఎంకె కూటమికి 53 స్థానాలు దక్కాయి. విజయ్ సింగిల్‌గా సింహం వలె ఎన్నికల బరిలో దిగి అనాదిగా ఆధిపత్యం చూపుతున్న రెండు ప్రాంతీయ పార్టీలను వెనక్కినెట్టి పార్టీ అతి పెద్దగా అవతరించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి చేరడం నమ్మశక్యంగా లేదు. ఈ అనూహ్య విజయంతో పాటు డియంకె అధినేత సిఎం స్టాలిన్ టివికె అభ్యర్థి చేతులో ఓటమి పాలుకావడం వరకు పరిస్థితి చేరడం విశేషం. దళపతిగా పిలుచుకునే విజయ్ నేడు సోషల్ మీడియాల్లో తెగ వైరల్ అవుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా టివికె పార్టీ విజయ దుందుభి మోగించడం ఓ సంచలనం అయ్యింది. రెండేళ్ళ రాజకీయ పార్టీ ఈ స్థాయిలో ప్రజల మన్ననలు పొందడం నమ్మశక్యంగా లేదు.

విజయ్ బాల్యం - విద్యాభ్యాసం :
ఎస్ ఎ చంద్రశేఖర్ - శోభ దంపతులకు 22 జూన్ 1974న జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్ (లేదా విజయ్) మద్రాస్‌లో జన్మించాడు.తండ్రి తమిళ సినీ దర్శకుడు,తల్లి సంగీత విద్వాంసురాలుగా పేరొందారు. మద్రాస్‌లో పాఠశాల విద్య, లయోలా కాలేజీ నుంచి విజువల్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే నటనపై మక్కువ కనబర్చిన విజయ్ తండ్రి దర్శకత్వంలో 1984లో నిర్మించిన "వెట్రి" సినిమాతో బాలనటుడిగా వెండితెర ప్రస్థానాన్ని ప్రారంభించాడు. 1992లో కథా నాయకుడిగా "నాలయ తీర్పు" సినిమాతో సినీరంగ ప్రవేశం చేసి మొత్తంగా 61 సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. తన సినిమాల్లో ఇప్పటి వరకు 32 పాటలు కూడా పాడి మెప్పించారు.

రాజకీయరంగ ప్రవేశం - ఎన్నికల రంగంలో ప్రభంజనం :
2024లో టివికె పార్టీని స్థాపించి యువతకు ఆదర్శ నాయకుడిగా తీవ్రమైన ప్రభావాన్ని చూపారు. సెప్టెంబర్ 2025లో జరిగిన విజయ్ రాజకీయ ర్యాలీ తొక్కిసలాటలో 41 మంది మరణించడంతో కొంత కలత చెంది ఆ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. తన ఆదర్శ నాయకులు ఎంజిఆర్, జయలలిత, కరుణానిధి అంటూనే వారు ఊపిరి పోయిన పార్టీలకు ముచ్చెమటలు పట్టించి తమిళనాట రాజకీయ చరిత్రను తిరగ రాసారు. సూపర్ స్టార్ అయిన తమ అభిమాన నటుడిగా విజయ్ అభిమాన గణంగా యువత, మహిళలను ఆకట్టుకోవడంలో విజయం సాధించారని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. సామాజిక న్యాయంపై విజయ్ చూపిన స్పష్ట వైఖరి, అవినీతి రహిత పాలనపై ఇచ్చిన హామీలు తన పార్టీ విజయానికి పునాదులుగా నిలిచాయని విశ్లేషకులు భావిస్తున్నారు. 2009 నుంచి తన అభిమాన సంఘాలను నిర్మించి పలు సామాజిక సేవాకార్యక్రమాలను కొనసాగించారు. రాజకీయ పార్టీ స్థాపనకు ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో తన అభిమానులను గెలిపించుకోగలిగారు. మద్యంపై స్పష్ట వైఖరి ప్రకటించడం, పలు మహిళా సంక్షేమ హామీలను ఇవ్వడంతో మహిళలు విజయ్ వెంట నిలిచి విజిల్ ఊదుతూ విజయం అందించారు. సినీ నటుడిగా విలక్షణ నటన, సామాన్యులకు చేరువయ్యే విలక్షణ వ్యక్తిత్వం, సమ్మిళితత్వం,ప్రగతిశీల భావజాలం లాంటివని విజయ్ పార్టీ గెలుపుకు ప్రధాన కారణం అయ్యాయి.తమిళనాట ద్విముఖ రాజకీయ వ్యవస్థను కాదని, టివికెకు పట్టం కట్టడం ఓ విశేషం.

వ్యక్తిగత జీవితం :
ఆగష్టు 1999లో సంగీతా సోర్నలింగంను హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వివాహమాడి ఒక కుమారుడు, ఒక కుమార్తెకు జన్మనిచ్చారు. విజయ్-సంగీత దంపతులు వ్యక్తిగత విభేదాలతో విడాకులు కోరుతూ కోర్టు మెట్లు ఎక్కారు. ఇటీవల కాలంలో ప్రముఖ నటి త్రిషతో కలిసి తిరుగుతున్న విజయ్ రానున్న రోజుల్లో ఆమెను వివాహం చేసుకోవచ్చనే వార్త ప్రబలంగా వినిపిస్తున్నది. అపారమైన యువజనుల మద్దతు, బలమైన వ్యవస్థాగతో నిర్మాణం, మార్పు కోరిన ఓటరు నాడి, మహిళలను ఆకర్షించడంలో విజయం, విలక్షణ వ్యక్తిత్వం, రాజకీయ విధానాల్లో స్పష్టత లాంటి కారణాలు నేడు దళపతిని సిఎం కుర్చీ వరకు చేర్చాయని విశ్లేషణ చేయాల్సి వస్తున్నది. విజయ్ సృష్టించడా సునామీకి రెండు తమిళ పార్టీలు కొట్టుకుపోయాయి. తమిళనాడులో ఉద్భవించిన ఈ మూడవ రాజకీయ శక్తి అక్కడి పౌరుల మెప్పు పొందే విధంగా పాలన కొనసాగించి తమిళుల మనసులు దోచుకోవాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# పశ్చిమ బెంగాల్‌లో విరబూసిన కమలం

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగల్‌లో కమలం, తమిళనాడులో విజిల్ వేసిన విజయ్, మలబారు క్షేత్రం హస్తగతం, పుదుచ్చేరి, అసోమ్‌లో మరో మారు వికసించిన కమలం విజయకేతనా ఎగురవేసి సంచలనాలను సృష్టించాయి. 293 అసెంబ్లీ సీట్లు కలిగిన పశ్చిమ బెంగాల్‌లో భాజపాకు 206, తృణముల్ కూటమికి 80 సీట్లు దక్కడంతో గత 15 ఏండ్ల దీదీ (అక్క) పాలనకు గండి పడడం చూస్తున్నాం. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. ఎన్నికలకు ముందు 'సర్ (ప్రత్యేక సమగ్ర సవరణ)' ప్రయోగించి అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన దాదాపు 91 లక్షల విదేశీయుల పేర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగించడంతో దీదీ కోపం కట్టలు తెంచుకోవడం చూసాం. ముస్లిమ్, ఇతర మైనారిటీ ఓట్లపై అమితమైన ప్రేమ కుమ్మరించిన వారిని అక్కున చేర్చుకొని హిందూవాదులను పలు హింసలకు గురి చేసినట్లు పత్రికలు ఏకరువు పెట్టడం గమనించాం. మైనారిటీలను అతిగా సంతుష్టీకరణతో హిందూ సమాజం భాజపా వైపు చేరడం జరిగింది.

దీదీ ఓటమికి వంద కారణాలు అనేకం :
2011 నుంచి వరుసగా మూడు పర్యాయాలు గెలుస్తూ వస్తున్న తృణముల్ మమతా బెనర్జీ ఆధిపత్యానికి కమలం గండి కొట్టడం చూస్తున్నాం. స్వతంత్ర భారత చరిత్రలో అత్యధికంగా 92.47 శాతం ఓటింగ్ జరగడం గమనించాం. ఉద్రిక్తతల నడుమ జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 2.5 లక్షల కేంద్ర బలగాలను నియమించడంతో జరిగింది. కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్లుగా ఈ ఎన్నికల్లో మమతా ఓటమికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. గత 15 ఏండ్లుగా తనదైన శైలిలో పాలన కొనసాగించిన దీదీ నేడు ప్రజావ్యతిరేకత, అవినీతి ఆరోపణలు, హిందూ ఓటర్ల ఏకీకరణ, సర్ ప్రయోగం, నాయకత్వ వైఫల్యాలు, మేనల్లుడు అభిషేక్ బెనర్జీ వివాదాస్పద కుటుంబ పాలన, అధికార అహంకారం, పాలనలో అలసత్వం, ఉద్యోగ నియామకాల్లో బహిరంగంగా అవినీతి రాజ్యమేలడం,భాజపా పక్కా ప్రణాళికతో నిలవడం, టిఎంసి అరాచక శక్తులను అక్కున చేర్చుకోవడం, సంఘ్ పరివార్ గడప గడపకు చేరడం, టిఎంసి కార్యకర్తల అవినీతి లీలలు, కట్ మనీ వసూళ్లు, ఉపాధి లేమి, అభివృద్ధి మందగించడం, అతి విశ్వాసం ముదరడం, భాజపా కేంద్ర పథకాలను ప్రచారం చేయడం, కుంభకోణాలు టిఎంసీలో సర్వసాధారణం కావడం, , అక్రమ వలసల్లో ప్రజల వ్యతిరేకత, మమత అభిమానుల సంఖ్యకు గండి పడినట్లు అయ్యింది. భాజపా పాలన వస్తే పశ్చిమ బెంగాల్‌లో డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి వేగం పుంజుకుంటుందని ప్రజలు నమ్మడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. ఒకప్పటి టిఎంసీ ప్రముఖ నేత సువేందు అధికారి పార్టీ మారి భాజపాలోకి చేరడానికి కుటుంబ పాలనే ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు.

ఎన్నికల్లో భాజపా పక్కా ప్రణాళికలు :
భాజపా, టిఎంసీల మధ్య హోరాహోరీ పోరు జరుగుతుందని అంచనా వేసినా ఫలితాలు ఏకపక్షంగా కమలం వైపు నిలవడం ఓ అద్భుత పరిశీలన. షాడా సిఎంగా వ్యవహరించిన అభిషేక్ బెనర్జీ వల్ల భాజపా గెలుపు సులభం అయ్యిందని తెలుస్తున్నది. బొగ్గు గనుల కుంభకోణంలో అభిషేక్ కుటుంబ సభ్యుల పేర్లు ఉండడం కూడా ప్రజాగ్రహానికి కారణం అయ్యింది. ఇటీవల ఒక మెడికల్ కాలేజీలో జరిగిన జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన కూడా ప్రజాగ్రహానికి ఆజ్యం పోసింది. టీచర్ల నియామకాల్లో జరిగిన భారీ అక్రమాలు సుప్రీమ్ కోర్టు వరకు చేరడం కూడా దీదీ ఓటమిని ఖరారు చేసింది. మాజీ మంత్రుల ఇంట్లో కోట్లాది రూపాయలు దొరకడం కూడా మమత పాలనకు మాయని మచ్చగా నిలిచింది. బంగ్లాదేశీయులు దేశంలోకి చొరబడి వెంటనే మమత స్వాగతం పలికి ఓటర్లుగా నమోదు చేయడం లాంటి చట్ట వ్యతిరేక కుట్రలను దీదీ సంకలన ఎత్తుకోవడం ప్రజలకు నచ్చలేదు.

దీదీ 15 ఏండ్ల పాలన కూడా సహజంగానే ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుంది. ఏదైనా అతి చేస్తే అధోగతి సహజమని ఈ ఫలితాలు బోధిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ఎవ్వరు గీత దాటినా ప్రజలు చురకలు పెడతారని ఈ ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయి. నేడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న భాజపా కూడా తమ హామీలను అమలు చేస్తూ, బెంగాల్ ప్రజల మనసులు దోచుకుంటూ, వెనకబడిన బెంగాల్‌ను వడివడిగా ముందుకు తీసుకురావాలని కోరుకుందాం. నరేంద్ర మోడీ దార్శనికతను కొనియాడుదాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో కో-ఆప్షన్ సభ్యుల జాబితాను ప్రకటించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కో-ఆప్షన్ సభ్యులుగా కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డి నియామకంలి**
**వేములవాడ మున్సిపాలిటీకి కొత్త కో-ఆప్షన్ సభ్యులు: ఉత్కంఠకు తెర దించిన అధిష్టానం**




. **వేములవాడ** వేములవాడ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ ఉత్కంఠభరితంగా సాగి, చివరకు విజయవంతంగా ముగిసింది. మున్సిపల్ కౌన్సిల్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న నాలుగు కో-ఆప్షన్ సభ్యుల స్థానాలకు గాను పార్టీ అధిష్టానం నలుగురు సభ్యుల పేర్లను అధికారికంగా ఖరారు చేసింది. కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను కో-ఆప్షన్ సభ్యులుగా ఎంపిక చేశారు. ?స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ప్రక్రియకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై వీరి పేర్లను ప్రకటించారు. పార్టీకి క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులకు మరియు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత కల్పిస్తూ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన సభ్యులందరికీ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలుపుతూ, వీరి నియామకం ద్వారా వేములవాడ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.



**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్థ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్థం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్ధం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్నాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్ధుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణవిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాధుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్ధిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# మంగళవారం వచ్చిన సంకష్ట చవితి మహాశుభం- ఈ విధంగా వ్రతం చేస్తే కోరికలు నెరవేరుతాయ్!

జ్యోతిష శాస్త్రం ప్రకారం నవగ్రహాల్లో గురు గ్రహాన్ని శుభ గ్రహంగా భావిస్తారు. ఒక్క గురువు అనుకూలంగా ఉంటే చాలు మిగిలిన అన్ని గ్రహాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ శుభ ఫలితాలు పొందవచ్చు. కానీ గురు గ్రహం అనుకూలత లేకుండా మిగిలిన ఎన్ని గ్రహాలు అనుకూలంగా ఉన్నా లాభం లేదు. గురు గ్రహ అనుకూలత కోసం గురువును ఆరాధించడంతో పాటు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల శుభ ఫలితాలు పొందవచ్చునని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఆ పరిహారాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



**హరిద్ర గణపతి**

పసుపు రంగు గురు గ్రహానికి ప్రతీక. హరిద్ర అంటే పసుపు అని అర్థం. హరిద్ర గణపతి అంటే పసుపు కొమ్ము గణపతి అని అర్థం. స్వచ్ఛమైన పసుపు కొమ్ము మీద గణపతి ఆకారాన్ని చెక్కి, ఆ గణపతిని పూజించిన గురు గ్రహ అనుగ్రహం కలుగుతాయి. జాతక చక్రంలో గురువు అనుకూలంగా లేని వారు పసుపు కొమ్ము గణపతిని పూజిస్తే వ్యతిరేక ఫలితాల నుంచి విముక్తి కలుగుతుంది.

**హరిద్ర గణపతి పూజ ఎలా చేయాలి?**

పూజామందిరంలో ఎరుపు లేదా పసుపు రంగు వస్త్రం పరిచి దానిపై పసుపుకొమ్ము గణపతిని ప్రతిష్ఠించాలి. పసుపు కొమ్ము గణపతికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మనసులో ఉన్న కోరికను చెప్పుకోవాలి. "ఓం హరిద్ర గణపతాయనమః" అనే మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు జపించాలి. గురు గ్రహ కారకత్వాల్లో సంతాన కారకత్వం ప్రధానమైనది. సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది. ఈ పసుపు గణపతిని పూజించడం వెనుక ఒక కథ ఉంది.

**పసుపు కొమ్ము ఇలా పుట్టింది!**

త్రిపురాసురులనే ముగ్గురు రాక్షసుల లోకకంటకులై ప్రజలను పీడిస్తుండేవారు. చివరకు శివుని చేతిలో వారు ఓడిపోయిన, వారు ముగ్గురు ఏకకాలంలో మరణించేలా వరం ఇవ్వాలని శివుని కోరుకుంటారు. వారి కోరిక ప్రకారం వారిని ఒకే కాలంలో సంహరించే ప్రయత్నంలో నందీశ్వరుడు త్రి శృంగములు కలిగినవాడు కావున ముగ్గురిని తన శృంగముల్లో ఒకే కాలమందు పైకెత్తగా శివుడు తన త్రిశూలంతో వారి ముగ్గురిని ఏక కాలంలో సంహరిస్తాడు. ఈ సందర్భంగా జరిగిన ఒక చిన్న అపశ్రుతి వల్ల నంది మధ్య శృంగం త్రిశూల ఉధృతికి నేల రాలింది. పరమేశ్వరుని వరం వల్ల నేలరాలిన ఆ 'పశువు కొమ్ము', పసుపు కొమ్ముగా మారి తొలి పూజలందుకొనే విఘ్నేశ్వరుని మూర్తి రూపంగా హరిద్ర మూర్తిగా పూజలందుకుంటోంది.

అందుకే మనం ఏ పూజ చేసినా, ఏ వ్రతం చేసినా, ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా ఆరంభంలో పసుపు గణపతిని చేసి పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

శుభానికి ప్రతీక పసుపు కొమ్ము గణపతి

గురుగ్రహం పసుపు వర్ణానికి అధిపతి. పసుపు కొమ్ము గణపతి శుభానికి ప్రతీక కావడం వల్ల మనం ఆరంభించే అర్చనాది కార్యక్రమాలు, ఆధ్యాత్మిక క్రతువులు శుభారంభాన్ని, మోక్ష కారకాన్ని కలుగజేస్తాయి. జ్యోతిష శాస్త్రంలో గురువు జ్ఞాన కారకుడు, సంతాన కారకుడు, గృహ సౌఖ్యం, ఆచారాలు మొదలైన వాటికి సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది.

గురువు అంటే?

గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేవాడని పురాణాలు చెబుతున్నాయి. జీవితంలో ఎదగడానికి, నిర్దేశించుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి అవసరమైన మార్గాన్ని సూచించి, ఆ దిశగా నడిపించేది గురువే. అలాంటి గురువు అనుగ్రహం కోసం దేవతల గురువైన 'బృహస్పతి'ని ప్రార్ధిస్తుంటాం.

**వ్యాధుల నుంచి రక్షించే గురు గ్రహం**

గురు గ్రహం ఒక రాశి నుంచి బయలుదేరి తిరిగి అదే రాశికి చేరుకోవడానికి 'పుష్కర కాలం' పడుతుంది. మేధోపరమైన ఉన్నత లక్షణాలను ప్రసాదించే గురువు, కొన్ని రకాల వ్యాధుల బారిన పడటానికి కారకుడు అవుతుంటాడు. జాతకంలో గురువు స్థానం సరిగ్గా లేనప్పుడు కాలేయ సంబంధమైన వ్యాధులు సంక్రమిస్తుంటాయి. ఇక పైకి తెలియకుండా లోలోపల విస్తరించే షుగర్, కేన్సర్ వంటి వ్యాధులు కూడా గురువు అనుగ్రహం లేకపోవడం వల్లనే కలుగుతాయి. ఇలాంటి వారు పసుపుకొమ్ము గణపతిని పూజించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఈ గురువులు పూజనీయులు**

జాతకరీత్యా గురు గ్రహం అనుకూలంగా లేనప్పుడు కలిగే దుష్ఫలితాల బారి నుంచి ఉపశమనం కోసం దత్తాత్రేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, శిరిడీ సాయిబాబా, రామకృష్ణ పరమహంస వంటి గురువులను పూజించడం వల్ల బృహస్పతి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు.

**శివస్వరూపం**

సాక్షాత్తు పరమేశ్వరుని స్వరూపంగా భావించే దక్షిణామూర్తిని స్మరించడం వల్ల గురుగ్రహాన్ని శాంతింపజేసి, వ్యతిరేక ఫలితాల నుంచి బయట పడవచ్చు. శనగలు గురు సంబంధమైన ధాన్యంగా చెబుతారు. కనుక, వాటిని దానం చేయడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది.

గురుసేవ పరమార్థం

గురుచరిత్ర పారాయణ చేయడం, గురు ధ్యానం, గురు స్మరణ, గురుసేవ మాత్రమే గురుగ్రహ అనుగ్రహానికి కారణమవుతాయి.

**హరిద్ర గణపతి పూజాఫలం**

సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించాలి. హరిద్ర గణపతిని పూజ గదిలో పెట్టుకుని పూజిస్తే ఇంటికి, ఇంట్లో ఉన్న వారికి అన్ని ఆటంకాలు తొలగుతాయి. అన్ని విధాల ధన, కనక, వస్తు, వాహనాలు వృద్ధి చెందుతాయి. ముఖ్యంగా గురువారం రోజు హరిద్ర గణపతిని పూజించడం వల్ల సకల శుభాలు చేకూరుతాయని శాస్త్ర వచనం.

శుభం భూయాత్!

**ముఖ్య గమనిక** : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# "షుగర్, బీపీ" కంట్రోల్లో ఉండాలా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ అవసరమే. శారీరక శ్రమ దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని సాధారణ వ్యాయామాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండెను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ఒకే రకమైన వ్యాయామంపై దృష్టి పెట్టితే సరిపోతుందని భావిస్తారు. కానీ, ఏరోబిక్, స్ట్రెంత్, బ్యాలెన్స్ శిక్షణ కలయిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!బ్రిస్క్ వాకింగ్ : చాలామంది నడక వల్ల కలిగే ప్రయోజనాలను తక్కువగా అంచనా వేస్తారు. కానీ, రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా నడిస్తే బీపీ అదుపులో ఉండటంతో పాటు చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని చెబుతున్నారు. అలాగే, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందట. రోజు గంటసేపు నడవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా, శరీరంలోని బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ క్రమంలో భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు పాటు నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త సరఫరాను మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని పేర్కొంది.మీకు నిత్యం 'అజీర్తిగా' అనిపిస్తోందా? - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చట!స్ట్రెంత్ ట్రైనింగ్ : చాలామంది స్ట్రెంత్ ట్రైనింగ్ అంటే కేవలం కండరాలను, బలాన్ని పెంచుకోవడానికి బరువులు ఎత్తడం మాత్రమే అనిపిస్తుంది. కానీ, ఇది రక్తప్రవాహంలో చేరే గ్లూకోజ్?ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో అధిక చక్కెర స్థాయిలు వల్ల



గుండెపై పడే ఒత్తిడి తగ్గుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రమం తప్పకుండా చేసే స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల ాా1జ స్థాయిలు మెరుగుపడతాయని, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.యోగా : యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్కువ తీవ్రత కలిగిన శారీరక కదలికలు, ధ్యానం, శ్వాస నియంత్రణను సమన్వయం చేస్తుంది. తద్వారా మనసుకి, శరీరానికి మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా, బీపీ మందులు వాడే వారికి ఇది ఎంతో సహాయపడుతుంది.హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : ఇందులో కొద్దిసేపు అత్యంత తీవ్రమైన వ్యాయామాలు, ఆ తర్వాత ఎక్కువసేపు తక్కువ తీవ్రత కలిగిన ఎక్సర్?సైజ్?లను మార్చి మార్చి చేస్తారు. ఇలా చేయడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 40 శాతం తగ్గుతుందని చెబుతారు. ఈ క్రమంలో మధుమేహం ఉన్నవారిలో ఈ రకమైన శిక్షణ వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది గుండె ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది.నీటి వ్యాయామాలు : నీటిలో చేసే వ్యాయామాలు కేవలం వినోదం లేదా విశ్రాంతి కోసం మాత్రమే కాదు. అవి మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు. ఎలాగంటే, 45 నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి, రక్తపోటును తగ్గించుకోవచ్చు. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, కేలరీలను కరిగిస్తుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అపరాధ భావం'తో బాధపడుతున్నారా? - అతిగా ఆలోచించొద్దంటున్న నిపుణులు!

కొన్నిసార్లు కారణం ఉన్నా, లేకపోయినా మన కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్?పై కోప్పడుతుంటాం. వారిని మాటలతో, చేతలతో బాధపెట్టిన పరిస్థితులూ ఉంటాయి. అయితే, ఆ టైంలో 'నేను చేసేది సరైందే' అనిపించినా, కొంత సమయం గడిచిన తర్వాత 'నేను అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది' అని పదేపదే అనుకుంటుంటాం. తప్పు చేశామనే అపరాధ భావం మనల్ని పట్టి పీడిస్తుంటుంది. పోనీ వారి దగ్గరకు వెళ్లి సారీ అడుగుదామంటే మనసొప్పదు. ఇలా బాధపడటం వల్ల మన మనసూ కుదుటపడదట. అందుకే, ఈ అపరాధ భావన నుంచి బయటపడి తిరిగి మామూలుగా మారడానికి నిపుణులు కొన్ని సలహాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పొరపాటు జరగకుండా : చాలామంది ఏదైనా పొరపాటు చేసినప్పుడో లేదా వివిధ కారణాల వల్ల ఇతరులపై కోపం ప్రదర్శించినప్పుడో తప్పు చేశామనే భావనతో ఉంటారు. అయితే, ఇలా బాధపడే ముందు, అసలు మనం చేసింది తప్పా? ఒప్పా? అని ప్రశాంతంగా ఆలోచించుకోమంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మనపై మనం నియంత్రణ కోల్పోతూ ఉంటామట. మరి కొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండానే పొరపాటు జరగవచ్చు. కాబట్టి, జరిగిన సంఘటనను ఓ సారి గుర్తు చేసుకోవాలి. దీనివల్ల పొరపాటు ఎక్కడ చేశామో అర్థం అవుతుంది. మళ్లీ అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. తద్వారా మనలో ఉన్న అపరాధ భావన తొలగిపోతుంది. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే - ముఖం



అందంగా మెరిసిపోతుందట!

పదేపదే తలచుకోవద్దు : ఏదైనా పొరపాటు జరిగినప్పుడు చాలామంది దాన్ని పదేపదే తలుచుకుంటూ బాధపడుతుంటారు. కొన్నిసార్లైతే జరిగింది చిన్న సంఘటనే అయినా, దాని వల్ల పెద్దగా నష్టమేమీ జరగకపోయినా, చేసిన తప్పునే మళ్లీమళ్లీ తలచుకుంటూ బాధపడిపోతుంటారు. అయితే, చిన్న విషయాలకు కూడా ఇలా అతిగా ఆలోచించడం వల్ల మనసు తప్పు చేశామనే భావనతో నిండిపోయి, మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త పడడం మంచిదని చెబుతున్నారు.క్షమాపణ కోరండి : కొన్నిసార్లు అకారణంగా ఎవరినైనా నిందించినా వారి కంటే మనమే ఎక్కువగా బాధపడుతూ ఉంటాం. కానీ, వారి ముందు ఆ భావాలను బయపెట్టలేం. అందుకే, వారి ముందుకు వెళ్లడానికి కూడా ధైర్యం చేయలేం. మరి కొంతమందైతే కేవలం వారితోనే కాకుండా వారికి సంబంధించిన వారితోనూ స్నేహపూర్వకంగా ఉండలేరు. దీంతో అనవసరంగా దూషించామనే భావన ఇంకా ఎక్కువైపోతుంది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆ భారాన్ని దించేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. దీనికోసం మీరు ఎవరిని దూషించారో వారి దగ్గరకు వెళ్లి సారీ అడగండి. అసలు ఎలాంటి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చిందో వారికి వివరించండి. అలాగే, జరిగిన సంఘటనను మళ్లీ చేయనని వారికి హామీ ఇవ్వండి. అప్పుడు పెద్ద మనసుతో వారే మిమ్మల్ని మన్నించేస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ మనసు కూడా తేలికపడుతుందని వివరిస్తున్నారు.

# ఢిల్లీ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!

ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక బ్యాడ్ న్యూస్. టీమ్ స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదు. మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని సిఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్ ఎరిక్ సైమన్స్ ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అధికారికంగా వెల్లడించాడు. ధోనీ కాఫ్ ఇంజూరీ నుంచి కోలుకుంటున్నాడని, అయితే ప్రస్తుతానికి అతను టీమ్‌తో కలిసి ఢిల్లీకి ప్రయాణించలేదని సైమన్స్ క్లారిటీ ఇచ్చాడు. ధోనీ ఎప్పుడు ఆడతాడు అనే విషయంపై అడిగిన ప్రశ్నకు సైమన్స్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీ అప్‌డేట్ ఇవ్వడం తన స్థాయికి మించిన విషయమని, అతను ప్రస్తుతం తమతో లేడు కానీ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. ఎప్పుడు సిద్ధంగా ఉండాలో అతనికి బాగా తెలుసని, సిద్ధంగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బరిలోకి దిగుతాడని సైమన్స్ పేర్కొన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గతేడాది మే 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత అతను మళ్ళీ ఐపీఎల్ గ్రౌండ్ లో కనిపించలేదు. ధోనీ రాక కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అతను గ్రౌండ్ లోకి అడుగుపెడితే ఆ జోష్ వేరే లెవల్ లో ఉంటుంది. ఢిల్లీతో జరిగే ఈ మ్యాచ్ సిఎస్‌కే కి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సిఎస్‌కే ఆరో స్థానంలో ఉంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలు



మాత్రమే అందుకుంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన మ్యాచుల్లో కనీసం నాలుగు విజయాలు సాధించాల్సి ఉంటుంది. ఇలాంటి టఫ్ సిట్యువేషన్ లో ధోనీ లేకపోవడం జట్టుకు ఒక లోటు అని చెప్పాలి. అయితే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మళ్ళీ ఫామ్‌లోకి రావడం టీమ్ కు పెద్ద రిలీఫ్ ఇచ్చింది. గత రెండు మ్యాచుల్లో అతను 74, 67 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ స్టైల్ పై ఎరిక్ సైమన్స్ ప్రశంసల వర్షం కురిపించాడు. బ్యాటింగ్ మధ్య లో తాను చాలా ఏకాంతగా, తపస్సు చేసినట్లు ఆడతాడని, చాలా ప్రశాంతంగా కనిపిస్తూనే వికెట్లు కష్టంగా ఉన్నప్పుడు పోరాడుతాడని పేర్కొన్నాడు. మంచి వికెట్ల మీదే కాకుండా కష్టమైన పిచ్ లపై పరుగులు చేయడమే ఒక క్వాలిటీ బ్యాటర్ లక్షణమని, అతను కేవలం 22 బంతుల్లో 50 పరుగులు చేసినా సరే ఎవరూ నోటీస్ చేయలేనంత క్లీన్ గా అతని ఆట ఉం టుందని పేర్కొన్నాడు..

# బుమ్రా వరుస వైఫల్యాలు



2026 ఐపీఎల్ సీజన్ ముంబయి ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్ ముగిసనా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్‌నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్‌లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్‌లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్‌నర్ జియోస్టార్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు 'స్లో బాల్' కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది" "ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు.

# ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!



భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.ముంబై ఇండియన్స్ తుది జట్టులోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. కేవలం 44 బంతుల్లోనే 84 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇందులో 7 కళ్లు చెదిరే సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190.91 స్ట్రైక్ రేట్‌తో రోహిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ వంఖడే ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన ట్రేడ్‌మార్క్ పుల్ షాట్లు, రిస్ట్ ఫ్లిక్స్‌తో స్టేడియంను హోరెత్తించాడు.ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, ఆయన ఈ సీజన్‌లో పిక్క కండరాల గాయం కారణంగా ఇంకా బరిలోకి దిగలేదు. ఇదే తరుణంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వరుసగా మ్యాచ్‌లు ఆడుతుండటంతో, త్వరలోనే ధోనీని వెనక్కి నెట్టి వీరిద్దరూ అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 39 ఏళ్ల వయసులోనూ రోహిత్ చూపుతున్న ఫిట్‌నెస్, ఫామ్ చూస్తుంటే, ఆయన మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు సాధించింది. వెస్టిండీస్ స్టార్ నికోలస్ పూరన్ కేవలం 21 బంతుల్లో 63 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చాడు. ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్ 44 పరుగులు జోడించాడు. అయితే, ముంబై బౌలర్ కోర్బిన్ బాష్ ఒకే ఓవర్లో వీరిద్దరినీ అవుట్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ఐడెన్ మార్క్రామ్ (31 నాటౌట్), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) రాణించడంతో లక్నో గౌరవప్రదమైన స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ అందించిన మెరుపు ఆరంభంతో ముంబై విజయం సులువైంది. సూర్యకుమార్ యాదవ్ (12), తిలక్ వర్మ (11) తక్కువ పరుగులకే వెనుదిరిగినప్పటికీ.. నమన్ ధీర్ (23), విల్ జాక్స్ (10 నాటౌట్) సమయోచితంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. విల్ జాక్స్ సిక్సర్‌తో మ్యాచ్ ముగించడం విశేషం. అభిమానులకు కంటి నిండా వినోదాన్ని పంచుతోంది. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం ముంబై ఇండియన్స్‌కు కొండంత బలాన్ని ఇస్తుండగా, తదుపరి మ్యాచ్‌లలో ఆయన ధోనీ రికార్డును ఎప్పుడు దాటుతారోనని క్రికెట్ లోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# మరో వివాదంలో భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్



భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్ మరో వివాదంలో చిక్కుకున్నారు. డోపింగ్ నిరోధక నిబంధనల్లో భాగంగా 'వేర్ ఎబౌట్స్' (అందుబాటులో ఉండే సమాచారం) విఫలమైనందుకు అంతర్జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఆమెకు నోటీసులు జారీ చేసింది. 2025 డిసెంబర్ 18న ఔట్-ఆఫ్-కాంపిటీషన్ డోపింగ్ పరీక్ష కోసం అధికారులు ప్రయత్నించినప్పుడు వినేష్ ఫోగాట్ అందుబాటులో లేకపోవడాన్ని ఐటీఏ తీవ్రంగా పరిగణించింది. గత 12 నెలల్లో వినేష్ ఫోగాట్ ఇలా నిబంధనలు పాటించకపోవడం ఇదే మొదటిసారి. మే 4, 2026 నాటి అధికారిక సమాచారంలో ఈ విషయాన్ని రికార్డు చేసినట్లు ఏజెన్సీ స్పష్టం చేసింది.నిబంధనల ప్రకారం.. ఎంపిక చేసిన అథ్లెట్లు తాము ఎక్కడ ఉంటామో ముందే సమాచారం అందించాలి. తద్వారా డోపింగ్ నియంత్రణ అధికారులు ఎప్పుడైనా వచ్చి నమూనాలను సేకరిస్తారు. 2025 డిసెంబర్ 18న అధికారులు వినేష్ ఫోగాట్ కోసం వెళ్లగా.. ఆమె నిర్దేశించిన సమయానికి అక్కడ లేదు. ఆ సమయంలో తాను హర్యానా అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైనట్లు వినేష్ ఫోగాట్ వివరణ ఇచ్చారు. బెంగళూరు నుంచి చండీగఢ్‌కు ప్రయాణించడం వల్ల దినచర్య మారిపోయిందని.. అలాగే ఇటీవల పండంటి బిడ్డకు జన్మనివ్వడం వల్ల వ్యక్తిగత బాధ్యతలు పెరిగాయని ఆమె పేర్కొన్నారు. అయితే, తన ప్రయాణ వివరాలను ముందుగానే అప్‌డేట్ చేయడంలో వినేష్ నిర్లక్ష్యం వహించారని ఐటీఏ తేల్చి చెప్పింది.ప్రస్తుతానికి ఇది యాంటీ డోపింగ్ నిబంధనల ఉల్లంఘన కిందకు రాదు, కేవలం హెచ్చరి మాత్రమే. కానీ, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిబంధనల ప్రకారం.. ఒక అథ్లెట్ 12 నెలల కాలంలో మూడు సార్లు ఇలా పరీక్షలకు అందుబాటులో లేకపోయినా లేదా సమాచారం ఇవ్వడంలో విఫలమైనా, దానిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో సదరు అథ్లెట్‌పై రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంటుంది. వినేష్‌కు ఇది మొదటి విఫల ప్రయత్నం కాబట్టి ప్రస్తుతం ఎలాంటి నిషేధం ఉండదు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన తర్వాత వినేష్ రిటైర్మెంట్ ప్రకటించి.. మళ్లీ గతేడాది డిసెంబర్‌లో రీ-ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆమె గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ద్వారా తిరిగి పోటీల్లోకి దిగాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి నోటీసులు రావడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నోటీసుపై అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ కోరడానికి ఐటీఏ ఆమెకు ఏడు రోజుల సమయం ఇచ్చింది. ఒకవేళ ఆమె సరైన ఆధారాలు చూపలేకపోతే, ఈ 'మిస్డ్ టెస్ట్' ఆమె రికార్డులో శాశ్వతంగా ఉండిపోతుంది.

# కోలుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డి

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊరటనిచ్చే వచ్చింది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి గాయంపై జట్టు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడని నితీష్, బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెట్టోరీ వెల్లడించారు. "ఈ ఉదయం నేను నితీష్‌తో మాట్లాడాను, అతను ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాడు. ఈరోజు ప్రాక్టీస్ సెషన్‌లో కూడా పాల్గొంటాడు. రేపటి మ్యాచ్‌లో అతను ఆడతాడనే నమ్ముతున్నాం" అని కోచ్ మీడియాకు వెల్లడించారు. నితీష్ కుమార్ రెడ్డి గైర్హాజరీలో కేకేఆర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ ఓటమిని చవిచూసింది. నితీష్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్మరణ్ రవిచంద్రన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతున్న నితీష్ జట్టులో ఉండటం ఎంతో కీలకమని కోచ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత అక్టోబర్‌లో తొడ గాయం, మెడ నొప్పితో బాధపడిన ఈ యువ ఆటగాడు, ఇప్పుడు కోలుకుని జట్టుకు బలాన్ని ఇస్తుండటం విశేషం. ప్రస్తుతం



పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ 12 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ప్లే-ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి అత్యంత కీలకం. ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు, పంజాబ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉంది. నితీష్ కుమార్ రెడ్డి తిరిగి రావడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.

# పాండ్యా భవితవ్యంపై చర్చ..!



ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు 2024లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు హార్దిక్ పాండ్యాకు ముందున్న సవాళ్లు ఏంటో అతనికి బాగా తెలుసు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌ను 2022లో విజేతగా, 2023లో రన్నరప్‌గా నిలిపి తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నాడు. కానీ, ముంబైకి తిరిగి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2024 సీజన్‌లో ముంబై పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవగా, 2025లో నాలుగో స్థానానికి చేరుకుని కాస్త మెరుగుపడింది. అయితే, ప్రస్తుత 2026 సీజన్ ముంబైని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో కేవలం 3 విజయాలు మాత్రమే సాధించి, ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించే స్థితికి చేరుకుంది. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నివేదిక ప్రకారం, ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇప్పటికీ హార్దిక్ పాండ్యాకే మద్దతుగా నిలుస్తోంది. జట్టు వైఫల్యానికి అతని నాయకత్వమే కారణమని వారు భావించడం లేదు. దానికి బదులుగా, ఐపీఎల్‌లో మారుతున్న ఆట తీరుకు జట్టు త్వరగా అలవాటు పడలేకపోవడమే ప్రధాన కారణమని వారు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా పవర్ ప్లేలో ఓపెనర్ల నుంచి లభించాల్సిన మెరుపు ఆరంభాలు, డెత్ ఓవర్లలో బౌలర్ల ప్రభావం తగ్గడం వంటి అంశాలే జట్టును దెబ్బతీశాయని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు, మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ రాబోయే మెగా వేలం గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "వచ్చే ఏడాది మీ కెప్టెన్ ఎవరు అనేది ముంబై ఆలోచించుకోవాలి. ఒకవేళ హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా కొనసాగకపోతే, అతన్ని వేలంలోకి వదిలేయడమే మంచిది. ఎందుకంటే, గత మూడు ఏళ్లుగా తను, తన జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అటువంటి వాతావరణంలో, కెప్టెన్సీ పోయిన తర్వాత అతను ఎలా ఆడతాడో చెప్పడం కష్టం" అని డౌల్ పేర్కొన్నాడు. కెప్టెన్సీ భారం తగ్గితే హార్దిక్ తన పాత ఫామ్‌ను తిరిగి సాధించగలరా అన్న ప్రశ్నకు డౌల్ స్పందిస్తూ.. "అది అతనికి స్వేచ్ఛను ఇవ్వవచ్చు లేదా నేను విఫలమయ్యాను అనే భావనను కలిగించవచ్చు. హార్దిక్ ఫిట్‌గా ఉంటే ప్రపంచంలోనే అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడు.

# ఆర్. బాల్కీకి దాసరి జాతీయ అవార్డు ప్రదానం



దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం (టీఎఫ్‌డీఏ) 'దర్శకుల దినోత్సవం' ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక 'దాసరి జాతీయ పురస్కారాన్ని' ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఆర్. బాల్కీకి ప్రదానం చేశారు. అలాగే, 'కోర్ట్' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు పొందిన యువ దర్శకుడు రామ్ జగదీశ్‌కు 'దాసరి డెబ్యూ డైరెక్టర్ అవార్డు'ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా తమిళ, కన్నడ దర్శకుల సంఘాల ప్రతినిధులు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరవడం విశేషం. అవార్డు అందుకున్న ఆర్. బాల్కీ మాట్లాడుతూ.. దాసరి వంటి మహనీయుడి జ్ఞాపకార్థం జరిగే కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. తెలుగు ప్రేక్షకుల సినిమా పట్ల ఉన్న అభిరుచి, అభిమానమే తెలుగు సినిమాను నేడు భారత చలనచిత్ర రంగానికి కేంద్రంగా నిలిపిందని ప్రశంసించారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు, జయసుధ, జయప్రద వంటి సీనియర్ నటులు, పలువురు దర్శకులు పాల్గొన్నారు.


# నన్ను బెంగాల్ నుంచి గెంటేశారు..

## మమతా బెనర్జీపై స్టార్ డైరెక్టర్ సంచలన ఆరోపణలు




పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై 'ది కశ్మీర్ ఫైల్స్' ఫేమ్, బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. తన కశ్మీర్ ఫైల్స్ సినిమాను రాష్ట్రంలో ఆడకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. పైగా తనని పూర్తిగా రాష్ట్రంలో అడుగుపెట్టకుండా బహిష్కరించారని తెలిపారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మమత నేతృత్వంలోని 'తృణమూల్ కాంగ్రెస్' ఘోర పరాజయం మూటగట్టుకున్న విషయం తెలిసిందే. స్వయంగా దీదీ సైతం భవానీపూర్‌లో ఎమ్మెల్యేగా ఓడిపోయారు. ఈ తరుణంలో అగ్నిహోత్రి వీడియో రూపంలో విడుదల చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'ది బెంగాల్ ఫైల్స్' చిత్రాన్నీ మమతా బెనర్జీ రాష్ట్రంలో నిషేధించారని అగ్నిహోత్రి ఆరోపించారు. చివరకు ట్రైలర్ లాంచ్‌ను సైతం అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. తమపై దాడులు జరిగాయని, అనేక కేసులు నమోదయ్యాయని తెలిపారు. అయినా వెనకడుగు వేయకుండా ఎన్నికల సమయంలో 'బెంగాల్ ఫైల్స్' సినిమాను రహస్యంగా అనేక మందికి చూపించినట్లు వెల్లడించారు. తన పోరాటానికి తగిన ఫలితం దక్కిందని.. ఎట్టకేలకు ఎన్నికల్లో గొప్ప విజయం సాధించామని వ్యాఖ్యానించారు. ఇక నుంచి బెంగాల్‌లో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదంటూ ఫలితాల అనంతరం విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు.

# సెన్స్ ఆఫ్ హ్యూమర్ అంటే అల్లు అర్జునే!




మెగా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టిన తర్వాత కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తున్నారు హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అందాల రాక్షసితో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లావణ్య, కెరీర్ ప్రారంభం నుంచే కథా ప్రధాన సినిమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగారు. తర్వాత పలు సక్సెస్‌ఫుల్ సినిమాల్లో నటించిన ఆమె, మిస్టర్ సినిమా టైమ్ లో తన కో యాక్టర్ వరుణ్ తేజ్ తో ఏర్పడిన స్నేహం, తర్వాత ప్రేమగా ఆ తర్వాత వివాహ బంధంగా మారింది. పెళ్లి తర్వాత కూడా లావణ్య సినిమాల్లో కొనసాగుతూ వస్తున్నారు. ప్రస్తుతం లావణ్య ప్రధాన పాత్రలో తెరకెక్కిన సతీ లీలావతి సినిమా రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో డైరెక్టర్ తాతినేని సత్య తెరకెక్కించిన ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ మంచి రెస్పాన్స్ ను రాబట్టగా, ఈ సినిమాతో లావణ్య మరోసారి తన నటనతో ఆకట్టుకునే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ట్రైలర్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రిలీజ్ చేయడం కూడా సినిమాపై హైప్‌ను పెంచింది. ఇది మెగా కుటుంబం నుంచి లావణ్యకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఇక వ్యక్తిగతంగా మెగా మరియు అల్లు కుటుంబ సభ్యులతో లావణ్యకు మంచి అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. లావణ్య ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెన్సాఫ్ హ్యూమర్ విషయంలో ఎవరి నుంచి నేర్చుకోవాలనుకుంటారనే ప్రశ్నకు లావణ్య ఎలాంటి సందేహం లేకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరును ప్రస్తావించారు. ఆయనకు ఉన్న టైమింగ్, సెన్సాఫ్ హ్యూమర్ తనకు చాలా ఇష్టమని, అలాంటి క్వాలిటీ ఎవరికైనా ఉండాలి అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జులై నుంచి సెట్స్‌పైకి చరణ్-సుకుమార్ సినిమా!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అభిమానులకు ఒకేసారి రెండు పెద్ద శుభవార్తలు అందించారు. ఒకవైపు ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' కాంబినేషన్ మళ్లీ సెట్స్ మీదకు వెళ్లేందుకు ముహూర్తం ఖరారైంది. దర్శకుడు సుకుమార్‌తో చరణ్ చేయబోతున్న కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జులై నుంచి ప్రారంభం కానుంది. ఈ వార్తతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారని సమాచారం. జులైలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలలో ఒకరైన చెర్రీ స్వయంగా ధ్రువీకరించారు. 'రంగస్థలం'కు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తుండటం విశేషం.

2018లో వచ్చిన 'రంగస్థలం' రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. చిట్టిబాబు పాత్రలో చరణ్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడమే కాకుండా జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది. అందుకే 'ఆర్‌సీ 17' ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సుకుమార్ ఈసారి ఎలాంటి కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారోనని అందరూ ఎదురుచూస్తున్నారు.



# నేను డబ్బు మనిషిని కాదు .. ఇష్టం లేని పని చేయను: ఎల్బీ శ్రీరామ్

ఎల్బీ శ్రీరామ్ .. తెలుగు తెరపై రచయితగా .. నటుడిగా తనదైన హాస్యాన్ని పరిగెత్తించిన ప్రతిభాశాలి. ఆయన బాడీ లాంగ్వేజ్ ను .. డైలాగ్ డెలివరీని ప్రేక్షకులు ఇష్టపడుతూ ఉంటారు. 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆయన తన కెరియర్ గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "రచయితగా ఉన్న నన్ను, నటుడిగా ఎక్కడికో తీసుకెళ్లి నిలబెట్టింది ఈవీవీ సత్యనారాయణ గారు. ఆయన చలవే ఇది" అన్నారు.

"రచయితగా నా స్పీడ్ చూసి మా ఇంట్లో వాళ్లే చాలా కంగారు పడ్డారు. మున్ముందు వచ్చే సినిమాలకు ఏం రాస్తాడు? అని మా పెద్దన్నయ్య వాళ్లు టెన్షన్ పడేవాళ్లు. నేను మాత్రం అదే తపనతో దూసుకుపోయేవాడిని. నటుడిగా 500 సినిమాలు చేసి ఉంటాను. ఆ తరువాత ఎక్కువగా తెరపై కనిపించడం లేదు. నటుడు తెరపై కనిపిస్తూ ఉంటేనే ఆడియన్స్ గుర్తుపెట్టుకుంటారు. ఎందుకు కనిపించడం కాలేదని ఆలోచన చేసేంత తీరిక ఎవరికీ ఉండక పోవచ్చు. అందుకే షార్ట్ ఫిలిమ్స్ చేసుకుంటున్నాను" అని అన్నారు.





# ప్రభాస్ సినిమా షూటింగ్..

## ఘోర ప్రమాదం.. ఒకరి మృతి

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామా 'ఫౌజీ' సెట్స్‌లో విషాదం నెలకొంది. ఈ ఉదయం షూటింగ్ నిమిత్తం వెళ్తున్న యూనిట్ సభ్యుల కారు హైదరాబాద్ శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ప్రమాదానికి గురైంది. కారు అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్న సమయంలో తమ సహచరుడు మరణించాడనే సమాచారంతో చిత్ర యూనిట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. మరోవైపు, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా యూనిట్‌లో ఈ ఘటన విషాద ఛాయలను నింపింది. మృతుడి కుటుంబానికి చిత్ర బృందం తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com